

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 5 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 20



# బాబ్బాబు... తప్పక రండి

- మున్సిపల్ ఎన్నికల్లో నిలబడ్డ
- మీ ఆశీస్సులు ఉండాలి... వచ్చి ఓటేసి గెలిపించండి
- రవాణా, ఇతర ఖర్చులు భరిస్తామని హామీ
- వలస ఓటర్ల కు అభ్యర్థులు గాలం
- ఫోన్ చేసి ఆత్మీయ పలకరింపులు

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు అన్ని అస్త్రాలు సంధిస్తున్నారు. తాము పోటీ చేస్తున్న వార్డుల్లోని కాలనీలను జల్లెడ పడుతున్నారు. కనిపించిన వారినల్లా ఆత్మీయంగా పలకరిస్తున్నారు. ఏకంగా వరుసలు కలిపేస్తూ ఓట్ల గాలం వేస్తున్నారు. ఖచ్చితంగా తమకు పడే ఓట్లు ఎన్ని.... మిగితా వారు ఎవరు చెబితే వింటారు అన్న దానిపై వాకబు చేస్తున్నారు. ఏ ఒక్క ఓటునూ వదలకూడదని ఓటర్ల జాబితా ముందేసుకుని మరి ఎక్కడ ఉన్నారో వెతికేస్తున్నారు. చిరునామా , ఫోన్ నంబర్ తెలుసుకునే పనిలో పడ్డారు. తాము ఉన్న ప్రాంతాలను వదిలి ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉంటున్న మిగతా 2లో..

## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మంత్రి కొండా సురేఖ

2 లో



## ఘనంగా వన దేవతల తిరుగువారం పండుగ

- అమ్మవార్లను దర్శించుకున్న 5లక్షల మంది భక్తులు
- 5 వేల మంది కార్మికులతో నిరంతరం పారిశుధ్య పనులు

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



2 లో

## సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

అధికారులు సమన్వయంతో పని చేయాలి

కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్




4 లో

## వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం

తిరుగువారం రోజున కొనసాగిన భక్తుల రద్దీ

తరలివస్తున్న భక్తజనం



2 లో



2 లో

## మిర్చి క్వింటాల్ @37100

వరంగల్ లో మిర్చికి ఆల్ టైం రికార్డు ధర

## ఘనంగా వన దేవతల

# తిరుగువారం పండుగ




తాడ్వాయి ఫిబ్రవరి 04మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ జాతర తిరుగువారం పండగ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో కలిసి జాతర చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించి నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని స్వచ్ఛమైన మేడారం గ్రామాన్ని గ్రామస్తులకు అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ బుధవారం మేడారం జాతర తిరువారం పండుగ ఘన నిర్వహించుకోవడం జరిగిందని సుమారు 5 లక్షల మంది భక్తులు వనదేవతలను దర్శించుకున్నారని తెలిపారు.ప్రధాన జాతర ముగిసిన అనంతరం కూడా భక్తుల రద్దీ కొనసాగుతున్న నేపథ్యం లో వారందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు,శానిటేషన్, రవాణా సౌకర్యం ఎటువంటి లోపం లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. 2026 మేడారం మహా జాతరకు సుమారు రెండు కోట్ల మందికి పైగా భక్తులు వచ్చారని ఇంకా వారం రోజులపాటు భక్తుల రద్దీ కొనసాగుతుందని పేర్కొన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య అధికారి,డీఎస్పీ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం

### తిరుగువారం రోజున కొనసాగిన భక్తుల రద్దీ

### తరలివస్తున్న భక్తజనం



తాడ్వాయి ఫిబ్రవరి 04మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ మాహజాతర బుధవారం తిరుగువారం సందర్భంగా వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహంతో కోలాహలంగా మారింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొదట గా జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం వన దేవతలకు బంగారం,ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల రద్దీ కొనసాగుతున్నా తరుణంలో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర పరిసర ప్రాంతాలలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు మేడారంలోని సమ్మక్క పూజా మందిరంలో,కన్నేపల్లి సారలమ్మ ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించి వన దేవతలకు దీప దూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవార్ల పూజ సామాగ్రి,పట్టు వస్త్రాలను పూజారులు భద్రపరిచి మొక్కలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పూజార్ల కుటుంబాలు, పూజారులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బాబ్బాబు... తప్పక రండి...

మొదటి పేజీ తరువాయి..

వారికి ఫోన్లు చేసి వరుసలు కలిపేసి మాటలతో అభ్యర్థులు మస్కా కొడుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇంత కాలం తాము ఎక్కడ ఉన్నామో ... ఏమైపోయామో కూడా పట్టించుకోని వారు ఒక్క సారిగా ఫోన్లు చేసి ఆప్యాయంగా పలుకరిస్తుం డడంతో వలస ఓటర్లు ఆశ్చర్యపోతున్నారు.

### మీ ఆశీస్సులు ఉండాలె...

మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్క ఓటు కకూడా తప్పిపోవద్దనే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో నిలబడ్డ మీ ఆశీస్సులు ఉండాలె వచ్చి ఓటేసి గెలిపించండి అని కోరుతున్నారు. మున్సిపల్ పరిధిలో పలు వార్డులో వందల సంఖ్య లో జనం వివిధ పనుల నిమిత్తం వలస పోయారు. వివిధ ఉద్యోగాల నేపథ్యంలో చాలా మంది వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు ఉపాధి వెతుక్కుంటూ వలస వెళ్లారు. మరో వైపు చాలా మంది తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించుకునేందుకు నగరాలకు వెళ్లారు. వేరే ప్రాంతాలకు జీవనాన్ని వెతుక్కుంటూ వెళ్లిన వారే. వీళ్లే ఓట్లు మాత్రం ఇప్పటికి ఉన్నాయి. కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థుల గెలుపు, ఓటములను శాసించగలిగే స్థాయిలో బయట ఉండడంతో చాలా మంది అభ్యర్థులు వీటి పై ఫోకస్ పెట్టారు.

### ఫోల్ మేనేజ్మెంట్ పై దృష్టి ...

ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో అభ్యర్థులు అన్ని రకాల వ్యూహాలు అమలు చేస్తున్నారు. పోలింగ్ రోజున ఓటర్లందరినీ కేంద్రాలకు రప్పించేలా అనుచరులు, పార్టీ నాయకులతో చర్చిస్తున్నారు. ఇతర ప్రాంతాలకు ఉన్న



ఓటర్లకు వరుస బెట్టి ఫోన్లు కొడుతున్నారు. ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు పారంభించారు. నిత్యం ఇదో పనిగా పెట్టుకున్నారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి నేరుగా వాళ్లు ఉన్న చోటికే వెళ్లి కలిసి ఖచ్చితంగా వచ్చి ఓటు వేయాలని కోరుతూ రవాణా ఖర్చుల కోసమంటూ చేతిలో ఎంతో కొంత పైసలు పెట్టి వస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. కుల పెద్దలు, పెద్ద మనుషుల ద్వారా చెప్పించడం , నేతల ద్వారా మాట్లాడించడం వంటివి కూడా చేస్తున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులంతా వరుసగా ఫోన్లు చేస్తుండడంతో ఎవరికీ ఓటు వేయాలో అర్థం కాక ఓటర్లు అయోమయంలో పడుతున్నారు. ఎంత మంది గ్రామాలకు వస్తారో ... ఎందరు తమ ఓటు హక్కును వినియోగించు కుంటారో వేచి చూడాలి.

## మిర్చి క్వింటాల్ @37100

### వరంగల్ లో మిర్చికి ఆల్ టైం రికార్డు ధర

ఎనుమాముల, ఫిబ్రవరి 4 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో మిర్చికి ఆల్ టైమ్ రికార్డు ధర నమోదైంది. వండర్ హాట్ మిర్చి ధర క్వింటాల్ కు రూ.37,100గా రికార్డు స్థాయిలో పలికింది. బుధవారం రైతులు మార్కెట్ కు తీసుకువచ్చిన మిర్చికి ఈ ధర పలికింది. గత నెల రోజులుగా రైతులు తీసుకు వస్తున్న మిర్చికి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. తేజ మిర్చి రూ.19,000 నుంచి రూ.20,000 క్వింటాలు వరకు పలుకుతోంది. వండర్ హాట్ మిర్చి ధర క్వింటాల్ కు రూ .30,000 నుండి రూ .37,000 వరకు,దేశీ రకం మిర్చికి క్వింటాలు రూ.35,000 నుంచి రూ.41,000 వరకు ధర లభిస్తోంది. ఈ ఏడాది మిర్చి విస్తీర్ణం తగ్గడం వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు తెలిపారు. గడిచిన కొన్ని రోజులుగా మిర్చికి ధరలు పెరుగుతున్నాయని వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మల్లేశం తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి కొండా సురేఖ

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొండా సురేఖ తెలిపారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు డివిజన్లలో మంత్రి కొండా సురేఖ పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎల్బీ నగర్ లో నిర్మించనున్న ఉర్దూ ఘర్, షాదీఖానా పనులను ప్రారంభించి, మైనారిటీ వర్గాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. అలాగే ఖిలా వరంగల్ పరిధిలోని చింతల్ ఈద్గా వద్ద చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడంతో స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ఖిలా వరంగల్ లోని శంభునిపేట మైనారిటీ కాలనీ , పూర్ణోదయ కాలనీల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రారంభించటం ద్వారా కాలనీల అభివృద్ధి మరింత వేగవంతం





అవుతుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేదలకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడేద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

### నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి

### కార్పొరేటర్ - సుంకరి మనీషా శివకుమార్

### డివిజన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



గీసుగొండ పిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య): అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ సుంకరి శివకుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధి జాన్ పాక లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను,శానిటేషన్,వాటర్ సప్లయ్ సమస్యలపై స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జాన్ పాక ప్రాంతంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ పనులు,త్రాగునీటి సరఫరా,వీధి దీపాల ఏర్పాటు,పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను పరిశీలించినట్లు తెలిపారు.పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని,నిర్ణీత గడువులోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాన్ పాక బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి తరలిన టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు




వరంగల్ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య)ఆల్ ఇండియా జాయింట్ ఆక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎ.ఐ. జాక్టో)ఫిబ్రవరి 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించి తలపెట్టిన పార్లమెంట్ మార్చ్ కార్యక్రమంలో పాల్గొనడానికి టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు బుధవారం తరలి వెళ్లారు.ఈ సందర్భంగా టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ మాట్లాడుతూ 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని, విద్యా ప్రైవేటీకరణను ప్రోత్సహించే విధంగా ఉన్న ఎన్.ఇ.పి - 2020 ను రద్దు చేయాలని,ఎన్.పి.ఎస్,యు.పి.ఎస్ విధానాలను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రాథమిక ఉపాధ్యాయులకు ఎం.ఎల్.సి ఓటు హక్కు కల్పించాలని, పాఠశాలల విలీనం,మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎ.ఐ. జాక్టో పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి సి. సుజన్ ప్రసాదరావు,కార్యదర్శులు కొంగర రవీందర్,గుండు కరుణాకర్, భాస్కర్ రావు,మోజెస్,మండల బాధ్యులు నాగబెల్లి కుమారస్వామి, దుద్యాల రవీందర్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## నేడు మేడారం హుండీల లెక్కింపు

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క- సారలమ్మ మహా జాతర హుండీలను గురువారం లెక్కించనున్నారు. హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ఈ ప్రక్రియ మొదలుకానుంది. జాతర సమయంలో గద్దెల ప్రాంగణంలో 827 హుండీలను ఏర్పాటు చేశారు. వాటిని ఇప్పటికే ఆర్టీసీ కార్గోలో హనుమకొండకు తరలించారు. నగదు, బంగారు, వెండి, విదేశీ కరెన్సీలను లెక్కించి, అక్కడే బ్యాంకులో డిపాజిట్ చేయనున్నారు. ఈ ఆదాయం నుంచి పూజారులకు ప్రభుత్వం వాటా ఇస్తుంది.

## మిర్చి సాగులోమేలైన విత్తనాలతో అధిక దిగుబడులు

### మిర్చి తోటలో రైతుల ప్రదర్శన




మహాదేవపూర్ ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ సూర్య: మేలైన విత్తనాలతో మిర్చి పంట సాగు చేస్తే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని కలష్ సీడ్స్ కంపెనీ ఏరియా మేనేజర్ రత్నాకర్ రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన రైతు కొరుపెల్లి సుగ్రీవ రావు కలష్ సీడ్స్ కంపెనీ బి ఎస్ ఎస్ -919 టమోటో వరంగల్ చాపట మిర్చి రకము విత్తనాలు సాగు చేసిన మిరప తోటలో రైతు పంట ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలష్ సీడ్స్ సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని అంతేకాక ఈ రకం విత్తనాలు అన్ని రకాల తెగుళ్లను వాతావరణ పరిస్థితులను తట్టుకోగలుగుతాయని దీనితో రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని వివరించారు. అంతేకాకుండా మార్కెట్లో ఈ రకం మిర్చికి అధిక ధర పలుకుతుందని మేలైన విత్తనాలను ఎంచుకొని రైతులు సాగు చేస్తే అధిక దిగుబడులతో లాభాల బాట పట్టవచ్చని తెలిపారు. అనంతరం రైతుల సమక్షంలో అధిక దిగుబడి సాధించిన రైతు సుగ్రీవరావును కంపెనీ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విత్తన డ్రిస్టిబూటర్ రాజమౌళి, శంకర్, విత్తన డీలర్లతోపాటు సుమారు 250మంది రైతులు పాల్గొన్నారు.



## అతివేగం కారణంగా అశోక్ లేలాండ్ వాహనం బోల్తా

### వెంటనే స్పందించి క్షతగాత్రులను దవాఖానకు చేర్చిన తాడ్వాయి ఎస్ ఐ జగదీశ్ అతని సిబ్బంది



ములుగు క్రైమ్, ఫిబ్రవరి 04(మేజర్ న్యూస్ సూర్య): చర్ల నుండి మేడారం వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం తాడ్వాయి మండలం పరిధిలో అతివేగం కారణంగా బోల్తా పడి ప్రమాదానికి గురైంది. కామరాం గ్రామాన్ని దాటి గిన్నెలవాగు బ్రిడ్జి సమీపంలోని మలుపు వద్ద వాహనం అతి వేగంగా వెళ్లడం వల్ల డ్రైవర్ నియంత్రణ కోల్పోయి వాహనం బోల్తా పడింది.ఈ ప్రమాదంలో వాహనంలో ప్రయాణిస్తున్న సుమారు 30 మంది ప్రయాణికుల్లో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే తాడ్వాయి ఎస్.ఐ. జగదీశ్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని అంబులెన్స్ లో సమీప దవాఖానకు తరలించి తక్షణ చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. వాహన డ్రైవర్లు మూల మలుపులు, వాగు బ్రిడ్జిల వద్ద వాహనాలను అతి వేగంగా నడపకుండా జాగ్రత్తలు పాటించాలని మూల మలుపుల వద్ద ఉన్న సూచికలను పాటిస్తూ వాహనాలు జాగ్రత్తగా నడుపాలని ఎస్ ఐ తెలియచేసారు.

### అంగన్ వాడి కేంద్రంలో అన్న ప్రాసన అక్షరాభ్యాసం



మహదేవపూర్ ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ సూర్య: మహదేవపూర్ మండలం ఎడపల్లి అంగన్వాడి 1,2 కేంద్రాలలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మోతే నీలరాని సాంబయ్య, సిడిపిఓ రాధికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లకు ప్రతి ఒక్కరు చిన్నారులను పంపించాలని సెంటర్లలో అందించే పౌష్టికాహారం ద్వారా పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని తగ్గించవచ్చని వివరించారు. సిడిపిఓ రాధిక మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న పాలు, గ్రుడ్డు, బాలామృతం వాటిలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. అంతేకాకుండా అంగన్వాడి కేంద్రాలలో పూర్వ విద్యను అందించడం ద్వారా పిల్లల్లో భాషా, సాంఘిక భావోద్వేగ, మేధో అభివృద్ధి, సృజనాత్మకత అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కావలసిన ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు స్పందన, హిమబిందు, అంగన్వాడి టీచర్లు జ్యోతి, లక్ష్మితోపాటు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

### కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఏర్పాట్ల పరిశీలన

### స్వామివారికి ప్రత్యేక పూజలు



భూపాలపల్లి రూరల్, (రేగొండ) ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య: సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ లు అన్నారు. ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బుధవారం కోటంచలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, పూజారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో వడివట్టం కట్టి ఘన స్వాగతం పలికారు.భద్రత, ట్రాఫిక్, మౌలిక సదుపాయాలపై సమీక్షఅనంతరం దేవాలయ పరిసరాల్లో సీఎం పర్యటనకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పారిశుద్ధ్యం, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రతి సెక్టార్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తామని తెలిపారు.దేవాలయాన్ని సుందరంగా అలంకరించాలని, పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి ముమ్మరంగా శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అందించాలన్నారు.ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ సీఎం పర్యటన దృష్ట్యా నాలుగు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సౌకర్యంగా దారి సూచించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.సీఎం పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ శ్వేత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ మహేష్, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి సామాజిక వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారం రాష్ట్ర సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులతో సామాజిక న్యాయ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఫిబ్రవరి 4, 2025న రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. సమాజం లోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దివ్యాంగులు, నిరుపేదలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, వృద్ధులకు న్యాయం, సేవా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.సామాజిక న్యాయం అనేది వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ నుంచే అలవాటుగా మారాలనే ఉద్దేశంతో ఈ రోజున పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి భంగం కలగకుండా ఉండేందుకే కమిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చట్టాలు న్యాయం జరిపించేందుకు ఉన్నప్పటికీ, పిల్లలు చిన్ననాటి నుంచే పెద్దలను గౌరవించే విలువలు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని, పెద్దల పట్ల సామాజిక భద్రత కలిగి ఉండేలా విద్యా సంస్థల నుంచే అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే కేసులు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని, ఇవి కేవలం చట్టాల ద్వారా మాత్రమే కాకుండా సమాజంలో మార్పు వచ్చినప్పుడే తగ్గుతాయని అన్నారు. అందుకే సామాజిక న్యాయంతో పాటు సామాజిక భద్రత కూడా అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీవో సుమ, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# శాయంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రవి




శాయంపేట, ఫిబ్రవరి 4 ,మేజర్ న్యూస్ సూర్య: శాయంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి, సాదాబైనామా, జాతీయ రహదారులు, మీ సేవా సర్టిఫికెట్స్, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, తదితర రికార్డులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా మండలానికి సంబంధించి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ మ్యాపింగ్ ప్రక్రియ ఎంతవరకు పూర్తయిందని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్టిఫికెట్స్ త్వరితగతిన జారీ చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. సర్టిఫికెట్స్ జారీ విషయంలో జాప్యం చేయకూడదని తెలియజేశారు. భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి సలహాలు, సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి

# మీడియా సహకారం అందించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్

వరంగల్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,






జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మునిసిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, ఆర్డీఓ సుమా డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, ఆదనపు పీఆర్ ఓ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్షా

హనుమకొండ, ఫిబ్రవరి 4 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని వెరిఫికేషన్ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ఇరవై పోలింగ్ కేంద్రాలలో 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో బీఎల్వోలు ఓటర్ల జాబితాను ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ చేస్తున్న ప్రక్రియపై వెరిఫికేషన్ అధికారులుగా నియమితులైన జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ చేస్తున్న విధానం, ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, వెరిఫికేషన్ అధికారులుగా పరిశీలించిన అంశాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బీఎల్వోలు ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతంగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని వెరిఫికేషన్ అధికారులకు తెలిపారు. బీఎల్వోలుగా ఉన్నవారు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారా లేదా పరిశీలించాలని ఆర్డీవో రాథోడ్ రమేష్ ను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా 2002 ఓటర్ల జాబితాను 2025 జాబితాతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేయడం లో బీఎల్వోలు కీలకంగా పని చేసే విధంగా వెరిఫికేషన్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తక్కువగా ఉన్న 20 పోలింగ్ కేంద్రాలతో పాటు అదనంగా 80 పోలింగ్ కేంద్రాలలో ఈ ప్రక్రియ ను మరింత వేగవంతం చేసేందుకు జిల్లా అధికారులను కేటాయించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వెరిఫికేషన్ అధికారులు డీఆర్డీవో మేన శ్రీను, డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఉద్యాన శాఖ అధికారి అనసూయ, ఇంచార్జి డీడబ్ల్యూవో విశ్వజ, మెప్మా కో ఆర్డినేటర్ రజితా రాణి, డీఎల్పీవో గంగా భవాని, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా లో ఘనంగా తెలంగాణ సామజిక న్యాయ దినోత్సవం

### జిల్లా,మండల, గ్రామ స్థాయి లో ప్రతిజ్ఞ చేసిన అధికారులు

### సామాజిక న్యాయం, సమానత్వం, సమ్మిళిత అభివృద్దే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య: అసమానతలకు, వివక్ష లేకుండా సమానత్వం తో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యమని ఈజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం తెలంగాణ సామజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్.ఎల్. నరసింహారావు అధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ముందుగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ ను చేపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం, సాధికారత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో వివక్షలు ,అసమానతలు, వర్గాభేదలు లేకుండా చూడాలని, రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలు అందరికి అందాలని ,బలహీన వర్గాలకు సమన అవకాశాలు ఇవ్వాలని , సామజిక న్యాయం అణగారిన వర్గాలకు అందేలా జిల్లా లోని అన్ని శాఖల అధికారులు ఈ అంశం పై అందరికి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ లో పని చేసే హౌస్ కీపింగ్ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమర్,బెన్ షాలోమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది హాజరయ్యారు.

## 15వ తేదీలోగా హౌసింగ్ శాఖకు అప్పగించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: డబుల్ బెడ్ రూమ్ నిర్మాణల హ్యాండోవర్ సంబందించి బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్యాంపు కార్యాలయం నుండి వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో గూగుల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్, ఇరిగేషన్, సోషల్ వెల్ఫేర్ తదితర ఇంజనీరింగ్ అధికారులు గతం లో చే పట్టిన రెండు పడక గదుల నిర్మాణలకు సంబందించిన పూర్తి వివరాలతో సహా ఫిబ్రవరి 15 వ తేదీ లోగ హౌసింగ్ శాఖ కి అప్పగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గూగుల్ మీటింగ్ లో పీడీ హౌసింగ్ మాత్రు నాయక్, హౌసింగ్ డి ఈ లు, ఆయా శాఖల ఈ ఈ లు, డి ఈ లు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే



### మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్-సీపీఎం కూటమి ని గెలిపించాలి

### ఆర్తి గార్డెన్ లో సీపీఎం పార్టీ విస్తృత స్థాయి సమావేశం

### హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 04మేజర్ న్యూస్):గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదేనని శాసనసభ్యులు డాక్టర్ ముఖ్య మురళి నాయక్ అన్నారు.బుధవారం స్థానిక ఆర్తీ గార్డెన్ లో బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపాలిటీ పరిధిలో ని సీపీఎం పార్టీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్ హాజరై మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రజా కూటమి అధికరంలో కీ వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం





ప్రవేశపెడుతుందని అన్నారు.పేదలకు సన్న బియ్యం, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఎన్నో శతాబ్దాల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వందే అని అన్నారు.గత మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్, సీపీఎం పార్టీ గా వైస్ చైర్మన్ గా పని చేసి అభివృద్ధి చేసిన అనుభవం ఉందని మున్సిపాలిటీ ప్రజలు అలోచించి, మున్సిపాలిటీ భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య,డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్య సోర్నపు సోమయ్య, ఆకుల రాజు, శెట్టి వెంకన్న, గుణగంటి రాజన్న, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, రామ్మూర్తి, రావుల రాజు, చీపిరి యాకయ్య, హిమానాయక్, కుమ్మరి కుంట్ల నాగన్న, సిపిఎం నుండి పోటీ చేస్తున్న వార్డు సభ్యులు చాగంటి భాగ్యమ్మ భానోత్ పద్మా సీతారాం, బానోతు బాబు, తేజవత్ వినోద తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

### ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

చిట్యాల, ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో జయశ్రీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలంలోని వివిధ పాఠశాల చెందిన విద్యార్థులకు మండల స్థాయి సీఎం కఫ్ క్రీడలలో కబడ్డీ, కోకో వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల ను స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మీతో పాటు ఎంపీడీవో జయశ్రీ, ఎంఈఓ కొడేపాక రఘుపతి, ఎస్త్స శ్రావణ్ కుమార్ లు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాస్పూర్తి తో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి చెందిన





వారు క్రీడా స్ఫూర్తితో తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు అభినందించి మండల స్థాయిలో గెలిచిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి క్రీడల పాల్గొంటారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, ఎంపీఓ రామకృష్ణ, కర్రు ప్రతాప్ రెడ్డి, నక్క భాస్కర్, ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, హై స్కూల్ ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి, బండి ప్రసాద్ నూకల లింగయ్య, గాజర్ల శ్రీనివాస్, తెడ్డు స్వరూప రాణి, చిట్టి భాస్కర్, వెన్నెల, శారద, ఉమ, అశోక్, సంగ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలి

### ఎన్నికల నిర్వహణపై

### హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు

### జనరల్ అబ్జర్వర్ శ్యామ్ ప్రసాద్ లాల్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 04మేజర్ న్యూస్):అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేయాలని పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్, కాల్, మీడియా సెంటర్ సందర్శించిన జనరల్ అబ్జర్వర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.బుధవారం మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్, జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల కాల్ సెంటర్, మీడియా సెంటర్, పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఎన్నికల నిర్వహణపై ఎలాంటి సమస్యలు సలహాలు సూచనలు ఉన్న కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ డేస్ ఫోన్ నెంబర్ 7995074803 ను సంప్రదించాలని సూచించారు.ప్రత్యేక హోదాల అధికారి హనుమ నాయక్, నిత్యం షిఫ్టులవారీగా సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.మీడియా సెంటర్ లో నిత్యం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వచ్చే వార్తలు , (పెయిడ్ న్యూస్) లను గమనిస్తూ ఉండాలని, పోటీ చేసే అభ్యర్థులు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, ద్వారా ముందస్తు ప్రచార అనుమతులను తీసుకోవాలని, ఎస్ఎస్టి, విఎస్టి, ఎంసీసీ, ఎంసీఎంసీ, ఎఫ్ఎస్టి, అకౌంటింగ్, కంట్రోల్ రూమ్ తదితర విభాగాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు.అనంతరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, మూడు పోలింగ్ కేంద్రాలు, సాంఘిక సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన కౌంటింగ్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు.ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలు, రూల్స్ ప్రకారం పక్కాగా ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ కేంద్రాలు పంపిణీ కేంద్రాలు రిసెప్షన్ తదితర ప్రదేశాలలో పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం, త్రాగునీరు, టెంట్లు, చైర్స్, టేబుల్స్, వాహన సదుపాయం,మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు.ఆయన వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె అనిల్ కుమార్, కాల్ సెంటర్ నోడల్ అధికారి హనుమ నాయక్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డిఈ ఉపేందర్, టిపిఓ సాయిరాం, అబ్జర్వర్ నోడల్ అధికారి క్రిష్ణవేణి, ఎం.సి.ఎం.సి నోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# మేడారంలో ముమ్మరంగా పారిశుధ్ధ్య పనులు

### 5000 మంది పారిశుధ్ధ్య కార్మికులతో పనులు

### డిపిఓ వెంకయ్య

తాడ్వాయి ఫిబ్రవరి 04మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతరను పునస్కరించుకొని జాతర అనంతరం కూడా 5000 మంది పారిశుధ్ధ్య కార్మికులతో పనులను మేడారంలోని జంపన్నవాగు, చిలకలగుట్ట, ఆర్టీసీ బస్టాండ్ ,గద్దెలు ,ప్రధాన కూడళ్లలో పారిశుధ్ధ్య పనులు ముమ్మారంగా సేపడుతున్నామని డిపిఓ వెంకయ్య అన్నారు.బుధవారం విలేకరుల సమావేశంలో






మాట్లాడుతూ మహా జాతరకు వచ్చిన భక్తులు వదిలేసిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసివేస్తూ జాతర అనంతరం కూడా భక్తులు తరలివస్తున్న దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు లేకుండా రోగాల బారిన పడకుండా ఈగలు ,దోమలు అంటువ్యాధులు ప్రబాలకుండా స్ప్రే పిచ్చికారి చేయడం జరుగుతుందని అన్నారు. మేడారంలో భక్తులు వదిలేసిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సతీష్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

### 16వ డివిజన్ కార్పొరేటర్ - సుంకరి మనీషా శివకుమార్



గీసుగొండ పిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య): డివిజన్ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని 16 డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ తెలిపారు.బుధవారం డివిజన్ పరిధిలోని గొర్రెకుంట సబ్ స్టేషన్ పరిధిలో టిజి ఎన్పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ పాల్గొని మాట్లాడారు.డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలను వివరించి తొందరలోనే పూర్తయ్యేలా ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ధర్మారం రైల్వే గేట్ అవతల ప్రజల కోసం నిరంతర 24 గంటల కరెంటు సప్లయ్ కొరకు అదనపు పోల్స్ వేసి లైన్లు తీసి అందించాలని కోరగా ఆరు నెలల లోపు అందిస్తామని తెలిపారు.జాన్ పాక గ్రామం మూడు సబ్ స్టేషన్ల పరిధిలో ఉండగా దానిని మొత్తం ఒకే సబ్ స్టేషన్ పరిధిలోకి అది గొర్రకుంట సబ్ స్టేషన్ పరిధిలోకి తీసుకురావాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా సాధ్యమైనంత తొందరగా పూర్తి చేస్తామని తెలిపారు.డివిజన్ పరిధిలోని నాలుగు గ్రామాలలో మిగిలి ఉన్న ఐరన్ పోల్స్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి వేణుగోపాల చారి గారు చైర్పర్సన్ టీజీఎన్పీడీసీఎల్ ,కె రమేష్ గారు మెంబర్ టెక్నికల్ టీజీఎన్పీడీసీఎల్,ఎన్ దేవేందర్,మెంబర్ ఫైనాన్స్ టీజీఎన్పీడీసీఎల్ ,ఎం రామారావు మెంబర్ ఇండిపెంట్ టీజీఎన్పీడీసీఎల్ గొర్రెకుంట సబ్ స్టేషన్ ఏఈ దిలీప్,సబ్ ఇంజనీర్ గంగుల. క్రాంతి,లైన్ ఇన్స్ పెక్టర్లు రాజనరేందర్, ఉపేందర్,ఏఎల్ఎం లు శశికుమార్,రవీందర్,హెల్పర్ నారాయణ, అధికారులు, సిబ్బంది ,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉత్కృష్ట పతకాన్ని అందుకున్న డీసీపీ రాజమహేంద్ర నాయక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్: పోలీస్ విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం వేస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ కు ప్రకటించిన ఉత్కృష్ట పతకాన్ని, బుధవారం సీపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా డిసిపి రాజమహేంద్ర నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డీసీపీకి అభినందనలు తెలియజేయడంతో పాటు విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే అధికారులకు శాఖ పరమైన గుర్తింపుతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు కూడా లభిస్తుందని సిపి తెలిపారు. 2010 డీఎస్పీగా పోలీస్ శాఖలో చేరిన రాజమండ్రి నాయక్ నెల్లూరు జిల్లాతో, వరంగల్ సిసిఎస్, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో డి.ఎస్పీగా పని చేసి 2017 అదనపు ఎస్పీగా భూపాలపల్లి, ఇంటెలిజెన్స్ లో పనిచేసి, 2021లో ఎస్పీ పదోన్నతి పొంది ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసారు. ప్రస్తుతం వెస్ట్ జోన్ డీసీపీ గా ఎంతో సమర్ధవంతంగా పనిచేయడంమే కాకుండా తను పని చేసిన సమయంలో ఎన్నో కీలక కేసులను పరిష్కరించడం డీసీపీ రాజమహేంద్ర నాయక్ కీలకంగా నిలిచారు. ఈ సందర్భంగా వెస్ట్ జోన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది డీసీపీ కి అభినందనలు తెలిపారు.




## పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ

వరంగల్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జనరల్ అబ్జర్వర్ కిల్లు శివకుమార్ నాయుడు సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ చాంబర్లో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అనుసరిస్తూ ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టగా, కలెక్టర్, జనరల్ అబ్జర్వర్లు దానిని నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వర్తించేందుకు రెండవ ర్యాండమైజేషన్ ద్వారా మొత్తం 80 మంది ప్రిసైడింగ్ అధికారులు, 80 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 240 మంది ఇతర పోలింగ్ అధికారులను కేటాయించారు. పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమ, డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే సిఎం కప్

### ఎంపిడిఓ క్రాంతి కుమార్



మల్హార్, ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య :గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీఓ క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్ల ఉన్నత పాఠశాలలో సిఎం కప్ 2026 మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. క్లస్టర్ లెవల్ పోటీలలో గెలుపొందిన వారితో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటిలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి కుమార్, ఎంఈఓ లక్ష్మణ్ రావు, తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, పిఈటిలు, ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.



### రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు

## ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: రానున్న వేసవిలో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మిషన్ భగీరథ నీటి సరఫరాపై ముందస్తు చర్యలపై జిల్లాలోని వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ నిర్మల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ పిహెచ్‌సీలు, అంగన్వాడీ కేం ద్రాలు తదితర సంస్థల్లో మిషన్ భగీరథ నీటి కనెక్షన్ లేని చోట్ల వివరాలను నివేదిక రూపంలో తక్షణమే అందించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి మండలంలో తాగునీటి వనరుల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించాలని, అవసరమైన చోట బోర్వెల్ మరమ్మత్తులు, మోటార్ల మార్పిడి, పైప్లైన్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సూచించారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఓవర్హెడ్ ట్యాంకులు, సంపులు, పంప్ హౌసుల పనితీరును తరచుగా తనిఖీ చేయాలని, లోపాలు గుర్తించిన వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా 8 రిజిస్టర్లు నిర్వహించాలని, గ్రామాల్లో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ లేని ఇండ్లను గుర్తించి కనెక్షన్ ఇప్పించే బాధ్యతను సర్పంచ్లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామాల్లో నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో పశువుల దాహార్తి తీర్చేందుకు తగిన నీటి ట్యాంకులు ఏర్పాటు చేసే బాధ్యతను సంబంధిత అధికారులు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

### సమాన అవకాశాలు కల్పించడమే

# ప్రభుత్వ లక్ష్యం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### భీమారంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో సామాజిక న్యాయ దినోత్సవంలో ముఖ్యఅతిథిగా

### హాజరైన జిల్లా కలెక్టర్




హసన్ పర్తి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి సామాజిక వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమారంలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, విద్యా సంస్థలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వెనుకబడిన, అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. బాలికలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని అన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించిన తర్వాతనే బాలికలు వివాహం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులతో సామాజిక న్యాయం, సమానత్వం, సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, హసన్ పర్తి తహసిల్దార్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సంపూర్ణ, వసతి గృహ వార్డెన్ ప్రియాంక, అధ్యాపకులు, కళాశాల వసతిగృహం విద్యార్థినులు పాల్గొన్నారు.




## సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పిస్తేనే నిజమైన అభివృద్ధి

### సామాజిక న్యాయ దినోత్సవంలో

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### రేగొండ మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో

### ఘనంగా సామాజిక న్యాయ దినోత్సవం



భూపాలపల్లి రూరల్ (రేగొండ) ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య: సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం రేగొండ మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన సామాజిక న్యాయ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలు, మహిళలు, దివ్యాంగులు, వెనుకబడిన తరగతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.సామాజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం సాధ్యమవుతాయని పేర్కొన్నారు.చట్టపరమైన హక్కులపై అవగాహన అవసరం ప్రతి పౌరుడు తన చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వివక్షకు తావు లేకుండా సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.అనంతరం సామాజిక న్యాయం పాటింపుపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, సహాయ బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, డిసిఓ స్వప్న, ప్రిన్సిపాల్ అపర్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థి దశలో క్రీడలు కీలకం





### గీసుగొండ సర్పంచ్ - వీరగోని రాజ్ కుమార్

### ముగిసిన మండల స్థాయి సీఎం కప్ పోటీలు

### నియోజకవర్గస్థాయి సీఎం కప్ పోటీలకు 105 మంది ఎంపిక

### ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

గీసుగొండ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థి దశలోనే క్రీడలు కీలకమని,ప్రతీ విద్యార్థి క్రీడల్లో రాణించాలని గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ అన్నారు.బుధవారం గీసుగొండ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలను ఎంపీడీవో కృష్ణవేణి, ఎంఈఓ రవీందర్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వం తోపాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని,క్రీడల్లో రాణించి పతకాలు సాధించిన విద్యార్థులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు.అనంతరం ఎంఈవో రవీందర్ మాట్లాడుతూ మండల స్థాయి సీఎం కప్ పోటీలలో పలు గ్రామాల నుండి 260 మంది క్రీడాకారులు పాల్గొనగా 105 మంది క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.మండల స్థాయి సీఎం కప్ పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు సర్పంచ్ బోజన వసతి కల్పించారని అన్నారు.కాగా ప్రైమరీ,హై స్కూల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు,యోగా ఆసనాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట ప్రమోద్,స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సుభాష్,ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నమ్రత,మండల ఎంపీవో పాక శ్రీనివాస్,సూపర్డెంట్ కమలాకర్, గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్,మండల క్రీడ హెచ్డిఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్,పిడిలు సుధాకర్,రాజు,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# సన్నధాన్యానికి బోనస్ వెంటనే

# రైతుల ఖాతాలో జమ చేయాలి



### రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

గోవిందరావుపేట, ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్ సూర్య) : సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం వెంటనే బోనస్ రైతులకు చెల్లించాలని రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పసుల గ్రామంలో బుధవారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల వెంకటరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు  మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు సన్నధాన్యం పండిస్తే క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించిందని, ధాన్యం డబ్బులు జమ అయిన రెండు రోజులలో బోనస్ డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిందని, రైతులు ధాన్యం ప్రభుత్వానికి ఇచ్చి రెండు నెలలైనా నేటికీ బోనస్ డబ్బులు పడలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక దఫా బోనస్ డబ్బులు విడుదల చేసినారు. రైతులు అసలే ధాన్యం దిగుబడులు ఎకరాకు10 నుంచి 15 కింటాలు కూడా దిగుబడులు రాలేదని రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో ఖర్చులు పెరిగి పెట్టుబడి కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సన్నధాన్యం రైతులకు బోనస్ వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో  పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో పొదిళ్ల చిట్టిబాబు, సోమ మల్లారెడ్డి, సిపిఎంమండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, గుండు రామస్వామి, కాపా కోటేశ్వరరావు, ఖ్యాతం సూర్యనారాయణ, సోమల్లారెడ్డి, కడారి నాగరాజు ఐలయ్య  కన్నోజ్ సదానందం తదితరులు పాల్గొన్నారు.



## నిర్దేశిత గడువులో అభివృద్ధి పనులను పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనుల పరిశీలన



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 4 ,మేజర్ న్యూస్ సూర్య: నిర్దేశిత గడువులో ఫ్లోరింగ్, హార్టికల్చర్ పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ భద్రకాళి బండ్ డి, ఇ జోన్ లలో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. రెండు రోజుల్లో అట్టి పనులను పూర్తి చేయాలని, ఫ్లోరింగ్, హార్టికల్చర్ సంబంధిత పనులను త్వరితంగా  పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.  భద్రకాళి బండ్ను పరిశీలించిన కమిషనర్  వివిధ జోన్లలో నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భద్రకాళి బండ్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సుచీర్ ఇండియా ఏజెన్సీపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి ,ఈ ఈ భీమ్ రావు , బల్దియా ఈ ఈ లు రవికుమార్, మాధవి లత  తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

### నాచారం సర్పంచ్ మానిఫేస్టోలో బాగంగా ఇచ్చిన హామీ అమలు

### కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు



మల్హర్, ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని నాచారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బొంకూరి బిక్షపతి, నాచారం పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన శంకేసి రామస్వామి కుటుంబాలను బుధవారం నాచారం సర్పంచ్ ఒర్రె వనమ్మ రాజైలు పరమార్శించి ఒక్కో కుటుంబానికి రూ 5016 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఇటివల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఒర్రె వనమ్మ రాజైలు ప్రవేశ పెట్టిన ఎలక్షన్ మానిఫేస్టోలో పేద కుటుంబానికి చెందిన వారు ఎవరైనా మృతి చెందితే తన వంతుగా ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం పట్ల పలువురు గ్రామస్తులు సర్పంచ్ ఒర్రె వనమ్మ రాజైలు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తూటి దేవేందర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మావురపు వెంకన్న, విజయగిరి మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో

# మిషన్ టెన్త్ క్లాస్



### ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపిడిఓ క్రాంతి కుమార్

### మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు

మల్హార్, ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, వారిని చదువుపై మరింత శ్రద్ధ పెట్టేలా ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మిషన్ టెన్త్ క్లాస్ అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో జెడ్పి హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో అందజేయనున్న బహుమతుల పై స్థానిక ఎంపీడీఓ క్రాంతి కుమార్, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు తో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి లక్ష్యాలను సాధించి విజేతలుగా నిలువాలని తెలిపారు. విద్యార్థులకు చదువు పై మరింత ప్రోత్సహించి వారి లక్ష్యాలను సాధించే దిశగా మార్గా నిర్దేశం చేసేందుకే శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గొప్ప యజ్ఞంల ఈ కార్యక్రమం తలపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ బహుమతులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత మార్కులతో మొట్టమొదటి స్థానాన్ని పొందిన వారికి రూ. 5 లక్షల నగదు బహుమానం, రెండవ స్థానాన్ని పొందిన వారికి రూ. 3 లక్షల నగదు, ప్రతి జిల్లా టాపర్ కు రూ. 2 లక్షల నగదును 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్షల నగదు బహుమానం, 612 మండలాలలో ప్రథమ స్థానాన్ని పొందిన ప్రతి విద్యార్థికి రూ. 10 వేల నగదు బహుమానం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మా ర్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మా త్రమే అందజేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి కుమార్, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూ రెన్స్ మేనేజర్ కట్టె సాగర్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ గాదె ప్రసాద్, తోట వెంక టస్వామి, ఎక్సిక్యూటివ్ మౌనికర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమైన

# 'సీఎం కప్' క్రీడా పోటీలు

### క్రీడలను ప్రారంభించిన ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్

గణపురం రూరల్ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో బుధవారం 'సీఎం కప్' మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని





పెంపొందిస్తాయని, చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన పోటీ స్ఫూర్తిని అలవరుచుకోవాలని ఆయన సూచించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఫిజికల్ డైరెక్టర్ కోసరి సరిత పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీల్లో క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించవచ్చు

### ఏటూర్ నాగారం వ్యవసాయ సహాయ సంచలకులు అవినాష్ శర్మ

తాడ్వాయి ఫిబ్రవరి 04మేజర్ న్యూస్ సూర్య : ప్రస్తుత రబీ సీజన్లో ప్రకృతి వ్యవసాయం సాగుబడిలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఎటునాగారం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ సూచించారు.బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలోనిరైతు వేదికలో వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ లోకల్ నాచురల్ ఫామింగ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో నేషనల్ మిషన్ ఆఫ్ నాచురల్ ఫామింగ్ (ఎన్ ఎమ్ ఎన్ ఎఫ్ ) స్కీమ్ కింద 15 క్లస్టర్లు 18 గ్రామాల నుంచి 30 మంది కృషి సఖిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఒక్కొక్క క్లస్టర్ లో 125 మంది ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను గుర్తించామని, ఇందులో 30 మంది కృషి సఖిలకు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్(సి ఆర్ పి) లో వీరికి ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం ఏటూరు నగారం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, అవినాష్ వర్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చును తగ్గించుకుని దిగుబడిని పెంచుకునే మార్గాలను అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడం విలువ ఆధారిగా ఉత్పత్తులుగా మార్చడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. కృషి సఖీలు ప్రకృతి వ్యవసాయంలో ములుగు జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, కషాయాల తయారీ గురించి నేల ఆరోగ్యం విత్తన శుద్ధి భూమి యొక్క ఆరోగ్యం తదతర అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట,కన్నాయి గూడెం మండలాల వ్యవసాయ అధికారులు జితేందర్ రెడ్డి, ముంజ మహేష్ లతో పాటు తాడ్వాయి,చల్వాయి క్లస్టర్ల ఏఈవో దుర్గాప్రసాద్, గోపాల్ రెడ్డి నాచురల్ ఫామింగ్ ఇన్స్టిట్యూషన్ సీఈవో బి. రజిత ,తాడ్వాయి గ్రామ సర్పంచ్ కోట్టెం ప్రవళిక ,మాస్టర్ ట్రైనర్ ఫార్మర్ ట్రైనర్ సాంబయ్య, తిరుపతిరెడ్డి, కృషి సఖీలు తదితరులు పాల్గొన్నారు.

## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

### అభ్యర్థి పాలకుర్తి రాధికా సోమశేఖర్



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి04,మేజర్ న్యూస్ (సూర్య ):ఈ నెల 11న జరిగే మున్సిపాలిటి ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని 5 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పాలకుర్తి రాధికాసోమశేఖర్ కోరారు. బుధవారం శివునిపల్లిలోని 5 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సంర్భంగా ఆమె వీధి వీధినా తిరుగుతూ తనకు ఒక్క అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు.తనను ఆశీర్వదించి గెలిస్తేవార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఇనుగాల యుగేందర్ రెడ్డి, పాలకుర్తి శ్రీనివాస్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసనికి శరీరక దృఢత్వానికి తోడ్పాడుతాయి

మహాదేవపూర్ ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: సి ఎం కప్ మండల స్థాయి క్రీడల పోటీలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ బుధవారం మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాలల ఆవరణలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. స్థానిక తహసీల్దార్ రామారావు మాట్లాడుతూ రాబోయే ఒలంపిక్స్ కి భారత క్రీడాకారి ఎక్కువ సంఖ్యలో పాల్గొని భారతదేశానికి ఎక్కువ పథకాలను తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు వ్యాయామ ఉపాధ్యాయులకు టీ షర్టులను పంపిణీ చేశారు.అనంతరం పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భవాని, ఎంఈఓ పురుషోత్తం రెడ్డి, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, సీఎం కప్ మండల క్రీడల ఇంచార్జి అర్జున్, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, కళ్యాణి, సరావత్ సుల్తానా తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ పతనం ప్రారంభమైంది

## బీజేపీ అభ్యర్థిని కొనుగోలు చేయడం సిగ్గుచేటు

## డా. కాళీ ప్రసాద్ రావు

పరకాల, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: బీఆర్ఎస్ పార్టీ పతనం మొదలైందని పరకాల బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీరుపై ఆయన ధ్వజమెత్తారు. బుధవారం పరకాల పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, పరకాల ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సంతోష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు సంపాదించిన డబ్బులతో ఇతర పార్టీల అభ్యర్థులను కొనుగోలు చేయడం మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆర్థిక అహంకారానికి నిదర్శనమన్నారు.

గతంలో కూడా ఇలాంటి రాజకీయాలు చేసిన బీఆర్ఎస్కు ప్రజలు గుణపాఠం చెప్పారని, మళ్లీ అదే పద్ధతి అనుసరించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. బీజేపీ అభ్యర్థులు డబ్బులతో రారని, అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వస్తారని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థిని బెదిరించి కొనుగోలు చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపుని చ్చారు.డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థిని బెదిరించి కొనుగోలు చేసిన బీఆర్ఎస్కు పతనం తప్పదన్నారు. బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలను ప్రజలు మర్చిపోలేదని చెప్పారు. గతంలో బీఫారమ్లతో గెలిచిన ఎమ్మెల్యేలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు మాజీ ఎమ్మెల్యేకు గుర్తు లేవా అని ప్రశ్నించారు. బీజేపీలో నిక్కాన కార్యకర్తలే ఉన్నారని, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 14వ వార్డులో జరిగిన ఘటన ఓటర్లను అవమానించే నీచ రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.

ప్రజాస్వామ్యం గెలవాలంటే బీజేపీ పార్టీని గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనూరి మేఘనాథ్ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం నడికుడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్ బాసాని సోమరాజు చంద్రమౌళి సల్పల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ నమోదు కోసం ప్రత్యేక కౌంటర్

## మున్సిపల్ కమిషనర్ జోనా

భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య: మునిసిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జోనా తెలిపారు.భూపాలపల్లి మునిసిపాలిటీకి సంబంధించిన 2వ సాధారణ మునిసిపల్ ఎన్నికలు–2026 నేపథ్యంలో, 11న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న భూపాలపల్లి మునిసి పాలిటీ పరిధిలోని ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునేందుకు 06 నుండి 08 వరకుఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు భూపాలపల్లి మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు తప్పనిసరిగాతమకు సంబంధిం చిన డ్యూటీ ఉత్తర్వుల ప్రతిని,గుర్తింపు కార్డు ఐడి కార్డు తో పాటు హాజరుకావలసి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

# న్యాయవాది హత్య అమానవీయ చర్య

## ఉద్యమ న్యాయవాదుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ శ్యామ్ కృష్ణ

వరంగల్ లీగల్: ఫిబ్రవరి 4: మేజర్ న్యూస్ (సూర్య) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కు చెందిన మహిళా న్యాయవాది స్వప్న హత్యను ఉద్యమ న్యాయవాదుల ఫోరం బుధవారం తీవ్రంగా ఖండించింది.న్యాయవాది దారుణ హత్య అనాగరిక అమానవీయ చర్యగా పేర్కొంటూ, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణం ప్రవేశపెట్టాలని, ఉద్యమ న్యాయవాదుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ ఓడపల్లి శ్యాం కృష్ణ, కో కన్వీనర్ అనుముల రమేష్, వరంగల్ ఇన్చార్జి రామగిరి ప్రభాకర్, కో కన్వీనర్లు రఫీ, కొంగర రాజు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువ మహిళ న్యాయవాది దారుణ హత్య న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా అభివర్ణించింది. నేరస్తులను ఆలస్యం చేయకుండా న్యాయస్థానం ముందుకు తీసుకువచ్చి సమగ్రమైన, నిష్పాక్షికమైన దర్యాప్తు జరిగేలా చూడాలని అధికారులను ఉద్యమ న్యాయవాదుల ఫోరం డిమాండ్ చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి నిరసన లో పాల్గొనాలని ఉద్యమ న్యాయవాదుల ఫోరం నాయకులు రాష్ట్ర యావత్ న్యాయవాద వర్గాన్ని కోరారు.

# భూపాలపల్లి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం



### గత పదేళ్లలో చేసిన అభివృద్ధే కనిపిస్తుంది

### ప్రజలను ముంచే పని మేమెప్పుడూ చేయం

### బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యేగండ్ర వెంకట రమణా రెడ్డి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని గత పదేళ్లలో చేసిన అభివృద్ధే కనిపిస్తుందని ప్రజలను ముంచే పని మేమెప్పుడూ చేయమని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో 3వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పిల్లలమర్రి శారద నారాయణ, 16వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి జ్యోతుల మంజుల లను గెలిపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నిజాయితీగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. భూమి పట్టాల విషయంలో ప్రజలను మోసం చేయలేదని, అవినీతికి తావు లేకుండా పనిచేశామని చెప్పారు. భూపాలపల్లి



అభివృద్ధి తమ హయాంలోనే జరిగిందని పేర్కొంటూ, ప్రజలు మళ్లీ మోసపోవద్దని కోరారు. భూపాలపల్లి జిల్లా, మున్సిపాలిటీ అభివృద్ధికి బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే సరైన మార్గమని తెలిపారు.



### డిఫాల్ట్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం

### ప్రభుత్వానికి రావలసిన బియ్యం లేదా దాని విలువను తప్పనిసరిగా రికవరీ చేస్తాం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య: డిఫాల్ట్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారంజిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి కలిసి డిఫాల్ట్ రైస్ మిల్లులపై రెవెన్యూ రికావరి ఆక్ట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించి, మిల్లింగ్ చేసి బియ్యాన్ని తిరిగి పౌర సరఫరాల సంస్థకు అప్పగించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం సరఫరా చేయని మిల్లర్లను డిఫాల్ట్ మిల్లర్లుగా గుర్తించడం జరిగిందన్నారు.జిల్లాలో ఉన్న 30 డిఫాల్ట్ రైస్ మిల్లులకు సంబంధించి మిల్లు యజమానులు మరియు భాగస్వాముల ఆస్తుల పూర్తి వివరాలను సమర్పించాలని సంబంధిత తహసిల్దార్లకు ఆదేశించారు. మిల్లు యజమానులు మరియు భాగస్వాములకు సంబంధించిన ఆస్తులను వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయకుండా ఉండేలా సంబంధిత సబ్ రిజిస్ట్రార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. డిఫాల్ట్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వానికి రావాల్సిన బియ్యం లేదా దాని విలువను తప్పనిసరిగా రికవరీ చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా పౌర సరఫరాల శాఖ అధికారులు కఠిన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ, డీఎం సివిల్ సప్లై. సంధ్యారాణి , డీసీఎస్ఓ కిష్టయ్య, సంబంధిత మండలాల తాసిల్దార్లు, సబ్ రిజిస్టార్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

### :సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

### ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయండి

జఫర్ ఘడ్ , ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర లో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడలు రద్దు కోసం సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఈనెల 12న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి పిలుపునిచ్చారు మండల కేంద్రంలో సిఐటియు సమావేశం కాట సుధాకర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి సీఐ టీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు లు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వ మే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను పెట్టుబడిదారీ కార్పోరేట్ యాజమా న్యాలకు ఆనుకూలంగా తీసుకొచ్చారని విమర్శించారు దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ఫలితంగా కోట్లాదిమంది



కార్మికులకు పని భద్రత కరువైందని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం గాలికి వదిలేసారని తీవ్రంగా మండిపడ్డారు కార్మికుల కనీస వేతనం నెలకు 26,000 అమలు చేయడం లేదు చాలి చాలని వేతనాలతో శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న అమాలి భవనం ట్రాన్స్పోర్ట్ రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని అన్నారు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఫిబ్రవరి 12న జరిగే జాతీయ కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ గుండెబోయిన రాజు పాల్గొన్నారు అనంతరం సిఐటియు గ్రామ సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సిఐటియు జఫర్గడ్ మండల కేంద్రం నూతన గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్ గా కాట సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ సభ్యులుగా కుల్ల సురేందర్ కుల్ల రామచంద్రు బంగారు చిరంజీవి తాటికాయల కుమార్ యాతం సోమయ్య సాకి నరసింగం చెన్నబోయిన సోమశేఖర్ చిలువేరు నాగరాజు యల్మకంటి సుధాకర్ నల్ల తీగల శ్రీను ఎండి అలీమ్ తాటికాయల రేణుక చిర్ర కుమార్ ఎన్నికైనారు

# రెండున్నర ఏళ్లలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే

- మున్సిపాలిటీ గులాబీ జెండా ఎగురవేస్తాం
- విలేకరుల సమావేశంలో 30 వార్డుల అభ్యర్థుల పరిచయం
- మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ నన్నపనేని నరేందర్
- నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట ఫిబ్రవరి 4,సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేట పట్టణంలోని గ్రీన్ రీసార్ట్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ నన్నపనేని నరేందర్.ఈ సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందింది.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డుల్లో 30 బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుంది. నర్సంపేట మున్సిపల్ పై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం. అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షాలను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాబోయే రోజుల్లో అధికార పార్టీ నాయకులకు ఓటు తో ప్రజలు తగిన బుద్ధి చెప్తారు.అవినీతి గుండా రాజకీయం బొందపెట్టడానికి , అసైన్డ్ భూములను కబ్జాలకు కాకుండా ఉండాలంటే బిఆర్ ఎస్ రావాలని కోరుతున్నారు.వ్యాపార వాణిజ్య,విద్యార్థి,యువత,ఇంటిలిజెన్స్,సీఎం సర్వేలో బిఆర్ఎస్ కు అనుకూలంగా ఉందని తేలింది. వరికి ఇచ్చే బోనస్ ముంచింది అని ప్రజలు తెలుపుతున్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 30 వేల ఇండ్లు ప్రకటించారుఇప్పుడు 10 వేల ఇండ్లు ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారు.రౌడీయిజాన్ని అంతం చేయాలంటే బిఆర్ఎస్ గెలిపించాలి. తెచ్చిన 42 కోట్ల నిధులతో కాంట్రాక్టర్ అవతారం ఎత్తి ప్రస్తుతం నర్సంపేటలో రోడ్లు వేస్తున్నారు.తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లాలో ముందుండి నడిపించిన వ్యక్తినీ నాపై మాట్లాడిన వారు. నర్సంపేటను ఎలా బాగు చేస్తారు.అన్ని కులాల ఆత్మగౌరవ భవనాలను ఎందుకు పూర్తి చేస్తలేరు.ప్రజల సమస్యల తీర్చేందుకే మున్సిపల్ ఎన్నికలు. 57 రకాల రోగ నిర్ధారణ కేంద్రాలు,అన్ని విధాలుగా నర్సంపేటలో క్రైం రేటు పెరిగిపోతున్నది.నాపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులు కేసులు పెడితే నేటికీ కేసు ఫైల్ చేయలేదు.ఇక పట్టణ ప్రజలకు రక్షణ ఉంటుందా వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ మేనిఫెస్టోతో ఎన్నికల్లో పోతారు.కాంగ్రెస్ పార్టీ చెప్పిన 420 హామీలు నెరవేర్చకుండా హామీలు తుంగలో తొక్కారు.వరంగల్ జిల్లాలో హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ నర్సంపేటలోనే కాంట్రాక్టు అవతారంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేసిన పనులకు క్వాలిటీ కంట్రోల్ ద్వారా పరిశీలన చేయిస్తాం. కేసీఆర్ ప్రభుత్వంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో నర్సంపేట అభివృద్ధి జరిగింది.వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే ప్రజలు సమహరించాలి.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజక వర్గ కో ఆర్డినేటర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలు వెలికితీయడంలో సూర్య పత్రిక ప్రత్యేకం

- ఆత్మకూరు గ్రామపంచాయతీ లో సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్
- ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్
- ఆత్మకూరు గ్రామ మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు

ఆత్మకూరు ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ (సూర్య) : ప్రజా సమస్యలను వెలికితీయడంలో సూర్య పత్రిక ప్రత్యేక పాత్ర పోషిస్తుందని పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. బుధవారం ఆత్మకూరు గ్రామపంచాయతీ ఆవరణలో సూర్య రిపోర్టర్



పెరుమాండ్ల శ్రీనివాస్ తో కలిసి సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేసి ప్రజల మన్ననలను పొందడంలో సూర్య దిన పత్రిక ముందు వరుసలో ఉందన్నారు. పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పత్రికలు వ్యవహరిస్తాయని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పత్రికలు నూతనంగా ఏర్పడిన పాలకవర్గాల దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేయాలని తెలిపారు. సూర్య దిన పత్రిక యాజమాన్యానికి పర్వతగిరి రాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, బిల్ కలెక్టర్ వడ్డేపల్లి రాంబాబు, మంద సారంగం ,కోగిల అశోక్ ,కరెంట్ హెల్పర్ పొగాకుల రాజు ,జంగా కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణి

- మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొడకండ్ల





కొడకండ్ల,ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య) : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొడకండ్ల స్కూల్ లో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండి విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో మంచి నైపుణ్యం ప్రదర్శించి భవిష్యత్ లో మంచి క్రీడాకారులుగా ఎదిగి మన గ్రామానికి మంచి పేరు తేవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్. గ్రామ పంచాయతీ వార్డు మెంబెర్స్ అనిల్,వంశీకృష్ణ ఉపాధ్యాయులు ఉమేష్,వేణు కవిత,వెంకటయ్య మౌనిక తదితరులు పాల్గొన్నారు.పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పసునూరి ఉమేష్ తన పుట్టినరోజు సందర్భంగా బహుమతులను స్వంత ఖర్చులతో అందించారు. వారికి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాంగ్రెస్ తోనే పేదలకు మేలు

- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్





మరిపెడ,ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాలం సునీత రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ వార్డు సభ్యుడు మోతీలాల్,బోడ దామోదర్ లతో పాటు కొంత మంది ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరవ వార్డు అభ్యర్థి కాలం సునీత రవీందర్ రెడ్డి గెలిపించాలని ప్రజలను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా స్థానిక నాయకులు కృషి చేయాలన్నారు.ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే నాయకత్వానికి గుర్తించి అభ్యర్థులుగా కేటాయించామన్నారు. కాంగ్రెస్ ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.వార్డులో మంచినీళ్లు,రోడ్లులు, డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మాజీ సర్పంచ్ రాంలాల్,మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష, నాయకులు అఫ్జల్,మెంచు అశోక్ కుమార్,గండి రమేష్,బోడ రమేష్,అక్బర్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## - కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు





నర్సంపేట ఫిబ్రవరి 4సూర్య ( మేజర్ న్యూస్) : కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈరోజు అఖిలపక్ష కార్మిక సంఘాలైన బిఆర్టియు, ఏఐటీయూసీ, ఐఆఫ్టియు, మాస్ లైన్ ఐ ఎఫ్ టి యు సంఘం ల ఆధ్వర్యంలో లినర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మరియు కమిటీ కార్యదర్శి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సింగరకొండ మాధవ శంకర్ కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు హమలీ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ. ఏ ఐ టి యు సి సివిల్ సప్లై రాష్ట్ర నాయకులు గుంపెల్లి మునీశ్వర్ ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ దేశంలో ఉన్న బడా కార్పొరేట్ శక్తులు దోపిడీ చేసుకోవడానికి కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని సాకుతో కేంద్ర ప్రభుత్వంతో నిలకతుఅయి కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని కార్మిక వర్గం ఒకటై ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరమండ్ల రవి రాములు జనార్ధన్ ప్రసాద్ మల్లయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీకేఎస్ రాష్ట్ర నూతన కార్యవర్గ ఆత్మీయ అభినందన సభ...

- కేజీకేఎస్ రాష్ట్ర కార్యవర్గానికి అభినందనలు..
- సమ్మయ్య గౌడ్ చిలువేరు..



కేసముద్రం,ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ (సూర్య):కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుధవారం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.రాష్ట్ర బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేయాలని తీర్మానించారు. నిరాహార దీక్ష కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభ లో ఎన్నుకున్న నూతన కార్యవర్గానికి సమాజ సేవకులు, చిలువేరు సమ్మిగౌడ్ మెమెంటో లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మయ్య గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తో పాటుగౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్ ఎలికట్టె విజయకుమార్ గౌడ్, వంగ సదానందం గౌడ్, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేశం, వివిధ జిల్లాల నుండి వచ్చిన కేజీ కేఎస్ నాయకులకు,సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బొలగాని జయరాములు, గౌని వెంకన్న , బాల్నే వెంకట మల్లయ్య, వి. వెంకట నరసయ్య,గౌని సాంబయ్య ,చౌగాని సీతారాములు, బూడిద గోపి, ఎస్ రమేష్ గౌడ్, ఎస్ వెంకట్ గౌడ్, మడ్డి అంజిబాబు, బుర్ర శ్రీనివాస్,యమగాని వెంకన్న ,రాగిరు కృష్ణయ్య, కొండం కరుణాకర్, మెరుగు వీరస్వామి, తదితరులకు అభినందన లు తెలిపారు.




## ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 04(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ముల్కనూరు ఆదర్శ పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని ప్రిన్సిపల్ ముజీబుర్ రెహమాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి ప్రవేశాలతో పాటు ఏడవ నుంచి పదవ తరగతుల వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు రుసుము ఓసీ అభ్యర్థులకు రూ.200, బీసీ/ఎస్సీ/ఎస్టీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.125గా నిర్ణయించినట్లు తెలిపారు. ఏప్రిల్ 9 నుంచి హాల్‌టికెట్లు అందుబాటులో ఉంటాయని, ఏప్రిల్ 19న ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఏడవ నుంచి పదవ తరగతుల పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు నిర్వహిస్తామని వెల్లడించారు. మరిన్ని వివరాలకు పాఠశాలను సంప్రదించవచ్చని సూచించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



పెద్దవంగర ఫిబ్రవరి 4: (సూర్య న్యూస్): పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన పోర్ల శ్రీను (50) అనారోగ్యంతో మృతిచెందగా ఆయన పార్థివ దేహానికి సర్పంచ్ ముద్దసాని పారిజాత మరియు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆర్థిక సహాయాన్ని అందించి, పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, సీనియర్ నాయకుడు సంజీవరావు, వార్డు సభ్యులు సోమలక్ష్మి రాములు, ఓంకార్, సబిత కుమార్, సురేష్ బాబు, సంపత్, యాకయ్య, సీనియర్ నాయకులు సాంబయ్య, భాస్కర్, మల్లయ్య, యాదయ్య, రాము, సోమయ్య, వెంకన్న సైదులు తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పౌష్టికరమైన ఆహారం అందివ్వాలి

- సర్పంచ్ చైతన్య నాగరాజు
- రెండవ అంగన్వాడి సెంటర్ ను విజిట్ చేసిన సర్పంచ్



నెల్లికుదురుఫిబ్రవరి4మేజర్ న్యూస్(సూర్య) గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పౌష్టి కరమైన ఆహారం,పాలు గుడ్లు అందివ్వాలని సర్పంచ్ చైతన్య నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని మునిగలవీడు గ్రామంలోని అంగన్వాడ రెండవ సెంటర్ ను గ్రామసర్పంచ్ బొల్లి కొండ చైతన్య పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని అందివ్వాలని, పాలు గుడ్లు బాలామృతం సరైన సమయంలో అందరికీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలోవార్డ్ మెంబర్లు ఐత వెంకటలక్ష్మి,బొజ్జ రేణుక పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన తెలుగు టీచర్ అలువాల శ్రీలత



గూడూరు ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు టీచర్ గా పని చేస్తున్న అలువాల శ్రీలత గారికి ప్రఖ్యాత సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నుండి సోమంచి శ్రీదేవి రచనలు - సమగ్ర పరిశీలన అనే అంశంపై సిద్ధాంత గ్రంథం సమర్పించినందుకు గాను సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు.

# మిత్ర ద్రోహి ఎమ్మెల్యేకు గుణపాఠం చెప్పండి

## - సిపిఐ అభ్యర్థులను గెలిపించండి
## - సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవరి04మేజర్ న్యూస్): కమ్యూనిస్టులకు మిత్రద్రోహిగా మారిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ కు మున్సిపాలిటీ ఎన్నికలలో గుణపాఠం చెప్పాలని,మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మిత్రద్రోహి మురళీ నాయక్ ను చిత్తుగా ఓడించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ 36వ వార్డు అభ్యర్థి, సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రచార సభలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికల్లో సిపిఐ మద్దతుతో గెలుపొంది, అధికారంలోకి వచ్చిన తరువాత, మిత్రులైన కమ్యూనిస్టులను మర్చిపోయిన స్థానిక శాసనసభ్యుల వైఖరిని ప్రజలు గమనించాలన్నారు. ఈ మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడించి ఎమ్మెల్యే కు ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికల అనంతరం తాము మిత్ర ధర్మాన్ని పాటిస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకత్వం కమ్యూనిస్టులతో కలిసి నడుస్తుంటే ఇక్కడ ఎమ్మెల్యే అందుకు విరుద్ధంగా కమ్యూనిస్టులను దూరం పెట్టడం సరికాదని అన్నారు. మిత్ర ధర్మాన్ని పాటించి ఎమ్మెల్యేకు గుణపాఠం చెప్పాలని, డబ్బు సంచులు, మద్యం సీసాలతో గెలవాలని అనుకునే అభ్యర్థులను ఓడించాలని కోరారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి మానుకోట అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పనిచేసే సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి,జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి,33 వ వార్డు అభ్యర్థి బి అజయ్ సారధి రెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, 36వ వార్డు అభ్యర్థి పెరుగు కుమార్,18 వార్డు అభ్యర్థి రేషపల్లి నవీన్, 22వ వార్డు అభ్యర్థి చింతకుంట్ల శ్రీదేవి, 21 వ వార్డు అభ్యర్థి ఎండి ఫాతిమా, 23వ వార్డు అభ్యర్థి నాగిల్లి యాకమ్మ 25వ వార్డు అభ్యర్థి నర్ర సంధ్య, 29వ వార్డు అభ్యర్థి నర శ్రావణ్ 24వ వార్డు అభ్యర్థి చింతకుంట్ల వెంకన్న 27వ వార్డు అభ్యర్థిని వెలుగు అశ్విని 31 వ వార్డు అభ్యర్థిని ఆబోతు సరళ తదితరులు పాల్గొన్నారు.



# ఐదో వార్డులో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



మరిపెడ,ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోడ రవి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి మాజీ సర్పంచి పానుగోతు రాంలాల్,దస్రు,శ్రీను లక్ష్మీపతి,ఎస్.కె సలీం మైనార్టీ నాయకులు సర్వర్, పార్టీ కార్యకర్తలు మహిళలు ఉన్నారు.

# చింతల గట్టు సమ్మక్క సారలమ్మ జాతరలో యునైటెడ్ అరబ్ నాణెం





గూడూరు ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చింతల గట్టు వట్టి వాగు సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రత్యేకత సంతరించుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ( యూఏఈ) 1 దిర్హామ్ నాణెం, హుండీ లెక్కింపు లో బయటపడింది. ఈ నాణెం అరబ్ వాళ్ళు వేసి ఉండవచ్చు అని జాతర నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ నాణెం లో సాంప్రదాయ అరేబియా డల్లా కాఫీ పాట్ డిజైన్ ఉంటుంది. నాణెం సాధారణంగా రాగి-నికెల్ మిశ్రమంతో తయారు చేయబడుతుంది. దీని వ్యాసం దాదాపు 24 మిమీ. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సెంట్రల్ బ్యాంక్ 1973 లో ఈ 1 దిర్హాం నాణేలను జారీ చేయడం ప్రారంభించింది అవి ఇప్పటికీ చెలామణిలో ఉన్నాయి. ఫిబ్రవరి 2026 నాటికి, 1 ఏ ఈ డి ( యూఏఈ దిర్హామ్) సుమారు 24.83 ఐ ఎన్ ఆర్ (భారతీయ రూపాయలు)మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చింతల గట్టు వట్టి వాగు సమ్మక్క సారలమ్మ జాతరలో అరబ్ నాణెం దొరకడంతో ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం

నల్లబెల్లి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య, ప్రభుత్వ పాఠశాలల పనితీరు , అభివృద్ధి కొరకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందం బుధవారం నల్లబెల్లి మండలంలోని బొల్లోనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసింది. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ గుండు రవి మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలల పనితీరుపై ప్యానల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా వరంగల్ జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేయడం కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారని వారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉదయం ప్రార్థన సమావేశం మొదలుకొని పరిసరాల పరిశుభ్రత, టాయిలెట్ ల నిర్వహణ, ఆటలు, లైబ్రరీ నిర్వహణ, ఉపాధ్యాయుల డైరీ, లెస్సన్ ప్లాన్స్, ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఐ పి రిజిస్టర్ లు, మధ్యాహ్న భోజన కార్యక్రమం, ఉపాధ్యాయుల హాజరు లాంటి అంశాలు అన్నింటినీ సమగ్రంగా పరిశీలించినట్లు తెలిపారు. ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం బొల్లోనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చేపట్టిన తనిఖీల్లో భాగంగా అన్ని అంశాలను పరిశీలించి, అన్ని రిజిస్టర్లు సక్రమంగా ఉన్నాయని సంతృప్తి చెందారు. కార్యక్రమంలో ప్రాథమికోన్నత స్థాయి పరిశీలన బృందం సభ్యులు కట్కూరి నరసింహులు, మెరుగు రఘుపతి బోల్లోనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శారద మేడం పాఠశాల ఉపాధ్యాయులు ఏ.శేఖర్, ఎమ్.అనూష, కె.అనిత,జె.మంజుల లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.



# నాగుర్లకు ఘన సన్మానం

## - ఫర్టిలైజర్స్ సీడ్స్ పెస్టిసైడ్స్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకన్న ను సన్మానించిన ఆత్మకూరు ఫర్టిలైజర్స్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్

ఆత్మకూరు ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్



అండ్ సీడ్స్ పెస్టిసైడ్స్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగుర్ల వెంకన్న నూ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన ఆత్మకూరు మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ,సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్మేటి రవితేజ, కోశాధికారి వెల్దె రాజు, మాజీ మండల అధ్యక్షులు అర్షం కుమారస్వామి, సభ్యులు రేవూరి దేవేందర్ రెడ్డి, ముద్దం మల్లికార్జున్, పోతరాజు రాము, కౌడగాని ప్రసాద్, కంచె రవీందర్ తదితరులు అందరు కలిసి ఘనంగా సన్మానించారు.

# ఘనంగా సామాజిక న్యాయ దినోత్సవం

## - గ్రామ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్ అల్వాల నర్సింగరావు



బచ్చన్నపేట ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ వేడుకలను సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి గ్రామ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుత వివక్ష లేకుండా ప్రతి వ్యక్తిని గౌరవిస్తానని అందరికీ సమానత్వం, న్యాయం మరియు గౌరవం కోసం నిలబడతానాని మరియు ఏ రూపంలోనైనా అన్యాయాన్ని ఎప్పుడూ సమర్థింనాని అందరినీ దయ మరియు సానుభూతితో చూస్తానా ని మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడతానని వారి కోసం నా గళాన్ని వినిపిస్తానాని సమ్మిళిత సమాజాన్ని నిర్మించడానికి విద్య మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని విలువైనదిగా భావిస్తానాని మన రాజ్యాంగ సూత్రాలను సమర్థిస్తానని మరియు న్యాయమైన, సామరస్యపూర్వకమైన మరియు సాధికారత కలిగిన తెలంగాణ మరియు భారతదేశం కోసం కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈవో అనిల్ రాజు, చక్రధర్, ఒకటో వార్డు మెంబర్ పురాణం శ్రీను, రెండో వార్డ్ మెంబర్ కర్రే ప్రశాంత్, కంటెం బాలరాజు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా దంతాలపల్లి గ్రామసభ

## - గ్రామాభివృద్ధే మా ధ్యేయం

## - సర్పంచ్ పొన్నోటి బాలాజీ








దంతాలపల్లి, ఫిబ్రవరి 4మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ పొన్నోటి బాలాజీ అధ్యక్షతన గ్రామాభివృద్ధి లక్ష్యంగా గ్రామ సభను నిర్వహించారు. విద్యా,ఆరోగ్యం,విద్యుత్,పౌరసరఫ రాల,అంగన్వాడి,ఉపాధి హామీ,పెన్షన్లు,రేషన్ కార్డులు, డ్వాక్రా,మౌలిక వసతుల కల్పన అంశాల పై చర్చించారు.గ్రామంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించి యాక్షన్ ప్లాన్ రూపొందించారు. 2026 - 27 సంవత్సరానికి గాను ఎన్ఆర్ఈజీఎస్ పనులను గుర్తించుట, గ్రామంలో కొత్త సిసి రోడ్లు నిర్మించుటకు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నర్సరీ ఏర్పాటు, మహిళా సమాఖ్య నూతన భవనం కోసం స్థలం గుర్తించి నిర్మాణం చేపట్టుటకు, అన్ని వీధుల్లో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయుటకు గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామస్తుల సలహాలతో తీర్మానం చేశారు.సమావేశానికి హాజరైన ఆరోగ్య, వ్యవసాయ శాఖ అధికారుల నుంచి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొన్నోటి బాలాజీ మాట్లాడుతూ దంతాలపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని,ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి వెంకన్న,వార్డు సభ్యులు,కార్యదర్శి వెంకన్న,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదరించండి సమస్య పరిష్కరిస్తా

## - స్వతంత్ర అభ్యర్థి గౌతమ్ రెడ్డి





మరిపెడ,ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్(సూర్య):ఆదరించండి అభివృద్ధి చేసి సమస్య పరిష్కరిస్తానని 12 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గుంట్ల గౌతమ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన 12 వ వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించి ఎయిర్ కూలర్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన వేడుకున్నారు.గడపను తట్టి మీ సమస్యను పరిష్కరిస్తాను నన్ను ఆదరించండి కోరారు.వార్డులో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి నోచకుండా నిర్లక్ష్యంగా ఉందని గెలిచిన వెంటనే సమస్యలను ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాప్రతినిధిగా నిరంతరం సేవకుడిగా సేవ చేస్తానని ఆయన తెలిపారు ఎన్నికల్లో భారీ మెజార్టీ గెలిపించి నన్ను ఆదరించాలని ఆయన కోరారు

# బిఆర్ఎస్‌కే డిఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

## - విలేకరుల సమావేశంలో డాక్టర్ వివేక్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 04మేజర్ న్యూస్): మానుకోట మున్సిపల్ ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి పార్టీ కి డిఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరుగుతుందని డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ తెలిపారు.బుధవారం ఆర్సీ క కన్వెన్షన్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 జరిగే మున్సిపల్ ఎన్నికల్లో తమ టీమ్ తరఫున బి ఆర్ ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించారు.జిల్లాలో విద్యా రంగం, యువత సమస్యలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని,హాస్టళ్లలో వసతులు మెరుగుపర్చాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, ప్రజా సమస్యలపై స్పందించే నాయకత్వం అవసరమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మాళోత్ శాంతికుమార్, గుగులోత్ సూర్యప్రకాష్, శీకాంత్, దిలీప్, జిల్లా అధ్యక్షుడు బానోత్ దేవేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

## - మాజీ మంత్రిని కలిసిన నాయకులు



పెద్దవంగర, ఫిబ్రవరి 4, (సూర్య న్యూస్); పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మరియు మండల నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా వల్లపు యాకన్న, ఉపాధ్యక్షుడు బొమ్మెర నాగేష్, కార్యదర్శి యాసారపు ప్రవీణ్, మహిళా అధ్యక్షురాలుగా యాసారపు కవితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరామ్ సుధీర్, వెంకటయ్య, వెంకటేష్, రవీందర్, సమ్మయ్య, ఐలయ్య, కమలాకర్, యాకయ్య, శ్రీనివాస్, బిక్షపతి, మల్లయ్య, అనిల్, యాకమ్మ,వెంకన్న,పూల్ సింగ్, సంజీవ ఉన్నారు.

# పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మిత్రబృందం



ఆత్మకూరు ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో సంగె పైడిద్ద పుట్టినరోజు సందర్భంగా బాల్య స్నేహితులు అన్న కొడుకులు కలిసి సంగె పైడిద్దకు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పైడిద్ద పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. సంగె పైడిద్ద మాట్లాడుతూ తన పుట్టినరోజును ఒక గొప్ప పండుగలా జరిపించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు అని మిత్రులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి సంగె మహేందర్, కాంగ్రెస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ జన్ను సుధాకర్, కాంగ్రెస్ మండల నాయకులు నాగెల్లి ఆంధ్రయ్య,సంగె సంతోష్,సంగె ఆనందం,సంగె చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం-కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపు కు సైనికుల్లా పని చేయాలి

## - విస్తృత స్థాయి సమావేశంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య





మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 04మేజర్ న్యూస్): మున్సిపాలిటీలో కాంగ్రెస్-సిపిఎం కూటమిల అభ్యర్థుల గెలుపునకు సిపిఎం నాయకులు , కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అన్ని వార్డు ల్లో విజయం సాధించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు.బధవారం స్థానిక ఆర్తి గార్డెన్ లో బుధవారం బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ పరిధిలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపులలో పక్షపాతం వహిస్తుందని,బిజెపి పాలిత రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయిస్తూ, బిజెపి పార్టీ అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ బడ్జెట్ ను కేటాయిస్తూ వివక్షత చూపడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఆదాని,అంబానీ,టాటా, బిర్లాకు, బడా కార్పొరేట్ సంస్థలకు ఎక్కువ రాయితీలు ఇచ్చి,పేద, మధ్యతరగతి, ప్రజలకు,కార్మికులకు, రైతులకు,తక్కువ రాయితీలు కల్పిస్తూ బడ్జెట్ కేటాయింపులు చేయడం అన్యాయం అన్నారు.ఎర్రజెండా నాయకత్వాన కేరళ,బెంగాల్ రాష్ట్రాల్లో స్థానిక సంస్థలకు పటిష్టమైన విధులు, నిధులు కేటాయించి సురక్షితమైన పరిపాలన అందించడం జరిగిందని, అదే తరహాలో దేశంలో ఇతర రాష్ట్రల లో కూడా ఇదే విధానాన్ని కొనసాగించాలని ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధీ నాడు పార్లమెంటులో ప్రస్తావించడం జరిగిందని, దీని ఫలితంగా 74వ రాజ్యాంగ సవరణ చేసి స్థానిక సంస్థలకు రావలసిన నిధులను కేటాయింపులు జరగాలని,18 రకాల భాద్యతలను మున్సిపాలిటీ ల పాలకవర్గాలకు అప్పగించిస్తూ రాజ్యాంగంలో పేర్కొన్నప్పటికీ బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలకు రావలసిన వాటాను గుప్పిట్లో పెట్టుకొని మున్సిపాలిటీలు, స్థానిక సంస్థలకు రావలసిన నిధులు కేటాయింపులలో వివక్షత చూపుతుందని ఆరోపించారు.రాష్ట్రానికి రావలసిన వాటాను దక్కేంతవరకు కేంద్రం పై పోరాటం చేయడంలో కాంగ్రెస్ పార్టీ,వామపక్షాలు, ఇతర పార్టీ లు ఐక్యంగా కృషి చేయాలని కోరారు.మానుకోట కు ఎన్నికలు జరుగుతున్నాయి అంటే మానుకోట మున్సిపాలిటీ భవిష్యత్ పై ఆధారపడి ఉందని అన్నారు.నిధులు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు అని భావించి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సిపిఎం పార్టీ మద్దతు ఇవ్వడం జరిగిందని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీ వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీలో ఉంటేనే సమస్యలు మరింత పరిష్కారం అవుతాయని, మున్సిపాలిటీ ప్రజలు ఆలోచించి కూటమికి పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, మాజీ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునగంటి రాజన్న, శెట్టి వెంకన్న, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, దుడ్డేల రామ్మూర్తి, రావుల రాజు, హేమా నాయక్, వెంకన్న కుమ్మరి కుంట్ల నాగన్న, పోటీ చేస్తున్న వార్డు సభ్యులు తేజావత్ వినోద,బానోతు బాబు,బానోత్ పద్మా సీతారాం, చాగంటి భాగ్యమ్మ, సోమయ్య పాల్గొన్నారు.

# ఘనంగా చింతల గట్టు వట్టివాగు తిరుగు వారం పండుగ





గూడూరు ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని చింతలగట్టు వట్టివాగు జాతర ముగింపు సందర్భంగా నిర్వహించే తిరుగువారం పండుగ బుధవారం గూడూరు మండలంలోని చింతల గట్టుపట్టు వాగు జాతరలో ఘనంగా నిర్వహించారు. తిరుగువారం పండుగ వన ప్రవేశం జాతర జరిగిన తరువాత మళ్ళీ వచ్చే బుధవారం తిరుగువారు పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవార్లను గద్దలపై నుండి తిరిగి వనానికి(అడవికి) పంపే వన ప్రవేశం లేదా తిరుగు ప్రయాణం ఆదివాసి పూజారు నిర్వహించే ప్రత్యేక పూజలు మరియు గద్దెలను శుభ్రం చేశారు. వన ప్రవేశం తిరుగు ప్రయాణం నాలుగు రోజులు మహాజాతర ముగిసిన తర్వాత సమ్మక్క సారలమ్మ దేవతలు గద్దెల నుండి ఆదివాసి సంప్రదాయ పద్ధతిలో అడవికి తిరిగి పంపిస్తారు. గుడిమిలిగే పండుగ నుండి జాతర జరిగే వేడుకల్లో భాగంగా గద్దెల వద్ద పూజలు చేసి అమ్మవార్లు వనానికి చేరుకున్నాక ఈ తిరుగు వారం పండుగ ఆదివాసి పూజారులు దారం సిద్దు,జాతర కమిటీ అధ్యక్షులు కారం లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆదివాసి పూజారులు సాంప్రదాయ పద్ధతిలో గద్దెలని శుభ్రం చేసి సమ్మక్క,సారలమ్మ పగిడిద్దరాజు,గోవిందరాజులకు, ప్రత్యేక పూజలు నిర్వహించి,డప్పు వాయిద్యాలతో తల్లులను సంప్రదాయ పద్ధతిలో వన ప్రవేశానికి పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జాతరలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు వారి బోనాలతో తల్లులకు నైవేద్యం సమర్పించడం జరిగినది. గూడూరు మండలంలోని 41 గ్రామపంచాయతీలోని భక్తులే కాకుండా వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఉపాధి హామీలో గోల్ మాల్

### - రూ.3.17085 రికవరీ కి ఆదేశాలు

మరిపెడ,ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఉపాధి హామీ 2024-25 ఆర్థిక సంవత్సరాని సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం గోల్ మాల్ కొనసాగింది.ఈ సమావేశానికి ఉపాధి కూలీలు ప్రజలు లేకుండా సభ నిర్వహించడంతో పనిచేసి నష్టపోయిన ఉపాధి కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కేవలం అధికారులు,ఫీల్డ్ అసిస్టెంట్ హాజరైన ఈ సమావేశానికి డిఆర్డిఏ పిడి మధుసూదన్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ సభ నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన 359 ఉపాధి హామీ పనులకు గాను రూ.6.64 కోట్లు నిధులు ఖర్చు చేయగా, పంచాయతీరాజ్ పథకం ద్వారా 69 పనులకు రూ.1.89 కోట్లు ఖర్చు చేశారు.ఈ ఖర్చు సంబంధించిన సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి గుర్తించి సేకరించిన పలు అంశలను సభలో చదివి వినిపించారు.ఇందులో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉపాధి పనుల నిర్వహణ పనుల్లో జరిగిన తప్పిదాలకు రూ.3.17,085 లక్షలు మరో రూ.55 వేలు పెనాల్టీలను సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ కార్యదర్శులు, టిఏ,ఈసీలకు,విధించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, విజయ,ఎస్ఆర్ పీ మహేష్, ఎస్టిఎం అజయ్ కుమార్, ఏపీవో మోహన్ రావు,డిఈ నర్సింహానాయక్,ఏఈ అజయ్,ఏపీఓ భీమ్లా నాయక్,మంగమ్మ,టిఏలు, కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారుద

## ఎస్ఐ చేతుల మీదుగా బిర్యాని సెంటర్ ప్రారంభం



ఇనుగుర్తి, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్దబస్టాండ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక బిర్యాని సెంటర్ ను ఇనుగుర్తి ఎస్ఐ గంగారపు కరుణాకర్ బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీన్య తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్, ఇనుగుర్తి ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, అయ్యగారిపల్లి మాజీ సర్పంచ్ మామిడి శోభన్, చీన్య తండా ఉపసర్పంచ్ కవిత సురేందర్,గూగులోత్ బిచ్చ,108 వెంకన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవిని దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా మొక్కలను పెంపు చేయాలి

### - ఎంపీడీవో సింగారపు కుమార్

### - నర్సరీల వాచర్లకు మొక్కలపై అవగాహన కల్పించిన ఎంపీడీవో





నెల్లికుదురు ఫిబ్రవరి4 మేజర్ న్యూస్(సూర్య) వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొనినర్సరీలో పెంచే మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనిఎంపీడీవో సింగారపు కుమార్ అన్నారు.బుధవారం మండలంలోని నల్లగుట్ట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు హేమలత అధ్యక్షతన మొక్కల పెంపకం పై వాచర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హాజరై మాట్లాడుతూ నర్సరీలో విత్తనాలు నాటడం నుంచి,మొలకెత్తి మొక్కలుగా తయారయ్యే వరకు జాగ్రత్త వహించాలని,మొక్కలకుమీరు అందించే సమయంలో నేరుగా పైపుతో కాకుండా షవర్లతో నీటిని చిలకరించాలని సూచించారు.మొక్కల పెంపు కోసం అవసరమైన సామాన్లు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఎటువంటి సమస్యలను వెంటనే తెలియపరచాలని,సమస్య తెలిస్తే పరిష్కారం ఉంటేనే అందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీఓ పద్మ,ఏపీవో,పంచాయతీ కార్యదర్శులు,ఎఫ్ ఏ,టి ఏ లు,వాచర్లు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శంగా నిలిచిన అనిత

**- వరల్డ్ కప్ షూటింగ్ బాల్ ఫెడరేషన్ లో బంగారు పథకాన్ని సాధించిన నూనవత్ అనిత చంద్రశేఖర్**

నెల్లికుదురు ఫిబ్రవరి 4మేజర్ న్యూస్(సూర్య) భారతదేశం గర్వించదగేలా,అందరికీ ఆదర్శంగా నిలిచి,వరల్డ్ కప్ షూటింగ్ బాల్ పేరదేషన్లో బంగారు పథకాలు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. మేచరాజుపల్లి గ్రామపంచాయతీ పడమటిగడ్డ తండాకు చెందినశాంతమ్మ యాకూబ్ లకూతురుగా జన్మించిఐదవ తరగతి వరకు తండాలో విద్యను అభ్యసించి,ఆరవ తరగతి నుండి 10 వరకు మేచరాజుపల్లిలో,హనుమకొండ బాలాజీ కాలేజీలో ఇంటర్ చదివి,హైదరాబాద్ దోమలగూడలో బీఈడీ చదివింది.తన భర్త చంద్రశేఖర్ ఇద్దరు పిల్లలనుఒకవైపు మరోవైపుతన లక్ష్యం కోసం పోరాడుతూవిజయానికి దరి చేరింది.ప్రస్తుతం జనగాం లోని జాఫర్గడ్ సాంఘిక సంక్షేమ పాఠశాలలోపి ఈ టి గాపనిచేస్తోంది.అదే క్రమంలో న్యూఢిల్లీలో జరిగిన వరల్డ్ కప్ షూటింగ్ బాల్ ఫెరదేషన్లోమొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించి భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది.తన విజయంపట్ల భర్త చంద్రశేఖర్, తల్లిదండ్రులు, గ్రామస్తులు సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు



వరంగల్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్లో బుధవారం ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో క్యాన్సర్పై అవగాహన పెంపొందించడం, ముందస్తు జాగ్రత్తలపై చైతన్యం కల్పించడం పై ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సు కు మెడికవర్ హాస్పిటల్ గ్యాస్ట్రో సర్జన్ డా. సునీల్ నాగులు పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమయానుకూల వైద్య పరీక్షల ప్రాముఖ్యత వంటి అంశాలపై వివరంగా మాట్లాడారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అప్పయ్య హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ నిర్మల , ఆర్.ఎం.ఓ మంజుల , మెడికవర్ హాస్పిటల్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ , ఈహెచ్ఎస్ పథకాల ద్వారా క్యాన్సర్కు సంబంధించిన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



# శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో పుష్కర ప్రయుక్త మహా కుంభాభిషేక మహోత్సవం



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్):- శ్రీ రామలింగేశ్వర స్వామి పుష్కర ప్రయుక్త మహా కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా 5వ రోజు చివరి రోజున దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం తో పాటు ఉదయం హోమము మహా పూర్ణావతి మధ్యాహ్నము మహా కుంభాభిషేక మహోత్సవము సాయంత్రము శాంతి కళ్యాణ మహోత్సవం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో బ్రహ్మశ్రీ అప్పయ్య శాస్త్రి కృష్ణమాచార్య సిద్ధాంతి వేద పండితులు దేవాలయ పూజారి శివరాజ్ దేవస్థాన చైర్మన్ రామిని రాజేశ్వర్, ఉపాధ్యక్షులు మహంకాళి హరిశ్చంద గుప్తా, ప్రధాన కార్యదర్శి కోకల మల్లేశం, కోశాధికారి అయిత శ్రీనివాసులు, సభ్యులు ద్వారక దాస్ బజాజ్, పుల్లూరు శ్రీనివాస్, కాసం సురేష్, అల్లాడి మహేశ్వర్, అల్లాడి ప్రభాకర్, పెద్ది శ్రీనివాస్, టి బాలాచారి, మారం శ్రీనివాస్, బచ్చు రమేష్, నాళ్ల మధు, మొగుళ్లపల్లి సిద్ధులు, బెల్దే శ్రీధర్ గుప్తా, దారం సోమయ్య పాల్గొన్నారు



# తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ



కొడకండ్ల ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం కొడకండ్ల తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కోలా చంద్రమోహన్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ అసమానతలకు వివక్ష లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యం అని తాహసిల్దార్ కోలా చంద్రమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిటీ పద్మజ,సినియర్ అసిస్టెంట్ సుమన్, సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

# గుంజేడు ముసలమ్మ ఆలయ ఈవోగా బాధ్యతల స్వీకరించిన యం.అనిల్



కొత్తగూడ, ఫిబ్రవరి 04 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండలంలోని శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ ఈవో శేషగిరి బుధవారం రోజున ఉద్యోగ విరమణ చేశారు. గత కొంతకాలంగా ఆలయ అభివృద్ధి మరియు నిర్వహణ బాధ్యతలను ఆయన సమర్ధవంతంగా నిర్వహించి, బుధవారం రోజున పదవీ విరమణ సందర్భంగా ఆలయ సిబ్బంది మరియు అర్చకులు ఆయన సేవలను కొనియాడారు.?ఆయన స్థానంలో నూతన కార్యనిర్వహనాధికారిగా వరంగల్కుచెందిన యం. అనిల్,నియమితులయ్యారు. బుధవారం రోజు న ఆయన అధికారికంగా ఆలయ ఈవోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన ఈవో అనిల్ పేర్కొన్నారు.

# రెండున్నర ఏళ్లలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**- 19వ వార్డు లో గులాబీ జెండా ఎగురవేస్తాం**

**- విలేకరుల సమావేశంలో 19 వార్డు అభ్యర్థి జంగాల రాధిక విజయ్.**





మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని 19 వ వార్డు ఈ నెల 11న జరిగే మున్సిపాలిటి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని 19వ వార్డు కౌన్సిలర్ జంగాల రాధిక విజయ్ కోరారు.బుధవారం గవర్నమెంట్ హాస్పిటల్ వీరి 19 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంర్భంగా ఆమె వీధి వీధినా తిరుగుతూ తనకు ఒక్క అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. తనను ఆశీర్వదించి గెలిస్తే వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు అందని భోజనం

- ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ పై ఎంపీడీవోకు ఫిర్యాదు
- సమయానికి హాస్టల్ కు రాని వార్డెన్
- మద్యం సేవించి విద్యార్థులను బెదిరిస్తున్న హాస్టల్ కుక్



ఇనుగుర్తి, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకపోగా చాలీచాలనంతా ఆహారం పెడుతున్నారని విద్యార్థులు బుధవారం స్థానిక ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు.మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహంలో 60 మందికి పైగా విద్యార్థులు వసతి గృహంలో ఉంటూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యర్థిస్తున్నారు. వసతి గృహంలో సరియైన సౌకర్యాలు లేక విద్యార్థులు క్రమక్రమేనా తగ్గుతూ వస్తున్నారు. ఇదే తరుణంలో విద్యార్థులకు రోజు మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టించే బాధ్యత హాస్టల్ వార్డెన్ కు ఉండగా మెనూ ప్రకారం ఆదివారం రోజున విద్యార్థులకు నాన్ వెజ్ ఆహారంగా పెట్టాలి. అందుకు బదులుగా కూరగాయల భోజనం పెట్టడంతో విద్యార్థులు వంట చేసే కుక్ ని ఈరోజు నాన్ వెజ్ కదా అంకుల్ అంటూ అడుగగా ఏమైనా ఉంటే హాస్టల్ వార్డెన్ ను అడగమని వార్డెన్ చెప్పిన ప్రకారమే మీకు కూరగాయల భోజనం పెడుతున్నామని విద్యార్థులకు తెలియజేశాడు. విద్యార్థులు హాస్టల్ వార్డెన్ ను చరవాణి ద్వారా సంప్రదించగా చికెన్ షాప్ కి వెళ్ళమని తెలిపారు. చికెన్ షాప్ నుండి చికెన్ తో పాటు విద్యార్థులకు ఇష్టమైన లివర్లను ఎక్కువగా తీసుకువచ్చి వంటలు చేసే కుక్ కి ఇచ్చారు. వంట తర్వాత ఒక్క విద్యార్థికి కూడా లివర్ రాకపోవడంతో విద్యార్థులందరూ ముకుమ్మడిగా ఎంపీడీవో పార్థసారధికి ఫిర్యాదు చేశారు. లివర్ల మాయంపై విచారణ జరపాలని కోరారు.చికెన్ కూరలో ఉండాల్సిన లివర్లు ఒక్కసారిగా మాయమయ్యాయని విద్యార్థులు ఆరోపించారు. అదేవిధంగా తమకు మెనూ ప్రకారం ఏ ఒక్క రోజు కూడా భోజనం పెట్టడం లేదని,విద్యార్థులకు ఇవ్వవలసిన దుప్పట్లను కూడా ఇవ్వకుండా ఉంచారని ఆరోపించారు. వంట చేసే కుక్ ప్రతిరోజు తాగి వచ్చి విద్యార్థులను భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. హాస్టల్ వార్డెన్ పై మరియు కుక్ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేసి మెనూ ప్రకారం భోజనం పెట్టేలాగా చూడాలన విద్యార్థులు ఎంపీడీవోను కోరారు.

# స్థానిక సమరంలో యువ నాయకుడు కార్తీక్ కుమార్

- అందరి చర్చ అతని గెలుపు గురించి
- అందరి చూపు అతను వైపే

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి. ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్): జనగామ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల పోరు ఉత్కంఠభరితంగా సాగుతున్న వేళ, 6వ వార్డులో బీజేపీ అభ్యర్థి జీవిలికపల్లి కార్తీక్ కుమార్ ప్రచారం లో దూసుకుపోతున్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలిచిన అతను ఇప్పుడు ప్రజా పరిపాలనకు ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్నారు.రోడ్లు, మౌలిక వసతుల విషయంలో అధికారులను నిలదీ సిన జీవిలికపల్లి కార్తీక్ కుమార్ జరగకపోతే కమిషనర్ స్థాయిలో పోరాటానికి దిగారు. చివరకు రోడ్డుకు అవసర మైన ముడి సామగ్రి సమకూర్చుకు ని, వాటిని ఇతరదిశకు మళ్లించే ప్రయత్నాన్ని అడ్డుకుని ప్రజల పక్షాన నిలబడ్డారు.అతను ఎవరో కాదు...జనగామ మున్సిపాలిటీ 6వ వార్డులో బీజేపీ తరఫున పోటీ చే స్తున్న జీవిలికపల్లి కార్తీక్ కుమార్ ప్రత్యే కంగా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే... జీవిలికపల్లి కార్తీక్ కుమార్ పీజీ వరకు చదువుకున్న యువ నాయకుడు కావడం ఈ ఎన్నికల్లో ఇతనికి మరింత బలంగా మారింది. వారు లోని నాయకత్వం! అని కోరుకులటున్నారని స్థాన కంగా చర్చసాగుతోంది.విద్యవంతులు కాకపోవడం, పైగా మిగతా అభ్యర్థులు అంతగా జీవిలికపల్లి కార్తీక్ కుమార్ ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలను ప్రత్యక్షం గా తెలుసుకుంటూ ముందుకు రావడం వల్ల, యువకులతో పాటు చదువుకున్న వర్గాల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది.కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనను ప్రజ లకు వివరిస్తూ ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు పాలకుల నిర్లక్ష్యంపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని, మార్పు, కోసం ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని ఆమె పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, పారదర్శక పాలన, అవినీతిరహిత పరిపాల నే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రచారంలో బీజేపీ నాయకుడు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని "బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం" అంటూ. నినాదాలు చేస్తూ ఉత్సాహం నింపారు. 6 వార్డులో బిజెపి విజయం ఖాయమని నేతలు ప్రజలు ధీమా వ్యక్తం చేశారు




# ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జనగామ జిల్లా కన్వీనర్ గా రాజీనామా చేసిన ఈగం శ్రీనివాస్



జనగామ టౌన్ సూర్య ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్: ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జనగామ జిల్లా కన్వీనర్ గా ఈగం శ్రీనివాస్ బుధవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు కేటాయించిన బి ఫారం ను రద్దు చేస్తూ అలవెన్స్ లో భాగంగా జాగృతి నాయకులకు ఇప్పించి నన్ను మోసం చేయడం జరిగింది. పార్టీలో సమన్వయ లోపం వల్ల ఒక స్పష్టమైన సమాధానం ఇవ్వలేక పోయారు. మనసు కలత చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నానని అని అన్నారు.

# ఆగ్రంపహాడ్ జాతర ఆదాయం 64.48 లక్షలు

- ఆగ్రంపహాడ్ జాతర ఈవో అద్దంకి నాగేశ్వరరావు



ఆత్మకూరు ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల్ ఆగ్రం పహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీల లెక్కింపు మంగళవారం నిర్వహించామన్నారు . జాతర మొత్తం రూపాయలు 64 లక్షల 48 వేల ఆదాయము వచ్చినట్లు ఈవో నాగేశ్వరరావు తెలిపారు. వరంగల్ రామన్నపేట లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు నిర్వహించామ్మన్నారు. మొత్తం 64 హుండీలను లెక్కించగా వివిధ మార్గాల ద్వారా ఈ ఆదాయం సమకూరినట్టు అధికారులు వెల్లడించారు.2024 సంవత్సరం లో వచ్చిన ఆదాయం కంటే 3. 56 లక్షల ఆదాయం పెరిగినట్లు జాతర ఈవో నాగేశ్వరరావు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో జాతర చైర్మన్ వంచ రంగారెడ్డి తో పాటు ఎండోమెంట్ అధికారులు పాలకవర్గం పాల్గొన్నట్టు తెలిపారు

# జనగామలో 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మిద్దెపాక భాస్కర్ ఆపిల్ గుర్తుకు ఓటు వేయాలని గడప గడపకు ప్రచారం





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలోని 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిద్దెపాక భాస్కర్ బాణాపురం పోచమ్మ ఆలయంలో వార్డు ప్రజలతో కలిసి పూజ చేసి ఇందిరమ్మ కాలనీ లో గడప గడపకు పెద్దఎత్తున తన మద్దతు దారులతో కలసి తిరుగుతూ వార్డు ప్రజలతో మమేకమై స్వతంత్ర అభ్యర్థిగా ఆపిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని కోరారు వార్డు ప్రజలు సానుకూలంగా స్పందించరూ అని అన్నారు.మాలాంటి యువకులకు ఒక్కసారి అవకాశం కల్పించి వార్డు అభివృద్ధి పనులను అందరి సహకారం తో చేసుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతకుంట్ల శ్రీనివాస్, ఎండి అయౌబ్, లింగాల అనిల్, దుసరి సంపత్, బోబాల రాజు, బిర్రు శివ, నిడిగొండ మహేష్, కొమ్మగల రమేష్, మేడిపల్లి కార్తీక్, కాసాని విజయ్ బిర్రు శ్రీధర్, వంగ మహేష్ వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీలు మరణించడం అత్యంత బాధాకరం

## - ప్రభుత్వం ఎక్స్ గ్రేషియో చెల్లించి ఆ కుటుంబాలను ఆదుకోవాలి
## - బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య, కూలీ పనికి వెళ్లి వస్తున్న క్రమంలో ప్రమాదానికి గురై నలుగురు వ్యవసాయ కూలీలు ప్రాణాలు కోల్పోవడం ,పలువురు తీవ్ర గాయాల పాలు కావడం అత్యంత బాధాకరమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మంగళవారం ఒక రైతు తోటలో పసువు తీయడానికి వెళ్లి పని ముగించుకొని ఇంటికి వస్తున్న సమయంలో మొగిలిపేట శివారులో ట్రాలీ ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తా పడడంతో ట్రాలీలో ఉన్నవారు దాని కింద ఇరుక్కుపోయి మంగళ రావు లలిత, సంపంగి సాయమ్మ, పెద్దిరెడ్డి గంగు, రొడ్డ వైష్ణవి ప్రాణాలు కోల్పోయారని మరో 8 మంది తీవ్రంగా గాయపడడం జరిగిందన్నారు. కూలీ నాలి చేసుకుంటేనే తప్ప బ్రతకలేని ఆ కూలీలు పనికి వెళ్లి మరణించడంతో కుటుంబ సభ్యుల బంధుమిత్రుల రోదనలు వర్ణనాతీతమన్నారు. వ్యవసాయ కూలీలు పనులకు వెళ్లిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి దుర్ఘటనలు జరిగి అనేక మంది కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారని, కూలీల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్న పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. చనిపోయిన నిరుపేదల కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించి అన్ని విధాల ఆదుకోవాలని , గాయాల పాలైన వారికి పూర్తి స్థాయిలో ఉచిత వైద్యం అందించి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారికి సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఆయన తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

## - 9వ వార్డులో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి గడప గడప ప్రచారం
## - పంజా కల్పనను గెలిపించాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి





తొర్రూర్ ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక మున్సిపల్ ఎన్నికల ప్రచారం 9వ వార్డులో కాంగ్రెస్ ప్రచార ఊపందుకుంది. ఎన్నికల ప్రచారంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గడప గడప ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పంజా కల్పనను ను అధిక మెజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ9వ వార్డు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆమె కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా వార్డులో అనేక సమస్యలు నెలకొన్నాయని, ఆమె పేర్కొన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు వచ్చినా నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆమె తెలిపారు. దానిలో భాగంగానే ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు తెలంగాణ మహిళా మణులకు ఉచిత బస్సు సౌకర్యం, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతు భరోసా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, సన్నాలకు 500 బోనస్ , రేషన్ కార్డ్ పేదలకు సన్న బియ్యం పంపిణీ, ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్లు అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కావున వార్డు ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తించి కాంగ్రెస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించి, మున్సిపల్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటాచారి భవాని అనిత దొంగారి రేవతి మంజుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివక్ష లేకుండా ప్రతి ఒక్కరిని గౌరవించాలి



తరిగొప్పుల ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య : అన్యాయాన్ని ఎవరు సహించవద్దని తరిగొప్పుల తహసిల్దార్ మైపాల్ రెడ్డి అన్నారు బుధవారం రోజున మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు అధికారులు మరియు ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం రోజున, వివక్ష లేకుండా ప్రతి వ్యక్తిని గౌరవిస్తానని . అందరికీ సమానత్వం, న్యాయం మరియు గౌరవం కోసం నిలబడతాను మరియు ఏ రూపంలోనైనా అన్యాయాన్ని ఎప్పుడూ సమర్థించను. అందరినీ దయ మరియు సానుభూతితో చూస్తాను వెనుకబడిన వారి కోసం నా గళాన్ని వినిపిస్తాను.సమ్మిళిత సమాజాన్ని నిర్మించడానికి నేను విద్య మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని విలువైనదిగా భావిస్తాను.మన రాజ్యాంగ సూత్రాలను సమర్థిస్తానని మరియు న్యాయమైన, సామరస్యపూర్వకమైన మరియు సాధికారత కలిగిన తెలంగాణ మరియు భారతదేశం కోసం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు ఈ. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి

## - పదోతరగతి టాపర్లకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నగదు పారితోషకం



నల్లబెల్లి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ సూర్య, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంత ప్రజలను ఆర్థిక నష్టపోకుండా ఉండాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ డివిజన్ మేనేజర్ వరప్రసాద్ అన్నారు . బుధవారం నల్లబెల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చదువుకో తెలంగాణ అనే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు చదువులో ముందుండాలని సూచించారు . ఈ సందర్భంగా డిఎం వర ప్రసాదు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతిభవంతులైన విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నగదు పంపిణీ చేపట్టినట్లు చెప్పారు . రాష్ట్రస్థాయిలో టాపర్ గా వచ్చిన విద్యార్థికి 5 లక్షలు , రెండో స్థానం విద్యార్థికి 3 లక్షల రూపాయల తో పాటు ప్రతి జిల్లా స్థాయి మొదటి స్థానం విద్యార్థులకు 2 రెండు లక్షల చొప్పున,119 నియోజకవర్గస్థాయి విద్యార్థులకు లక్ష రూపాయలు , రాష్ట్రంలోని 6 29 మండల స్థాయిలో ప్రథమ టాపర్లకు పదివేల చొప్పున నగదును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అందిస్తున్నా అన్నారు . ఈ కార్యక్రమంలో నల్లబెల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత , కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి ఏ . సునీత నందిగామ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తోపాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ యాదండ్ల రాజు , నల్లబెల్లి డివో పి . శ్రీను , బీడీఈ చరణ్ రాజ్, విజయ్ రెడ్డి లు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలు బిజెపితోనే సాధ్యం

## - డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి





నర్సంపేట ఫిబ్రవరి 4, సూర్య ( మేజర్ న్యూస్) : నర్సంపేట మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈరోజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి 22 ఎస్సీ జనరల్ స్థానంలో మైసి శోభన్ ని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలనే అనే నినాదంతో తెచ్చుకున్న బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత ఈ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలదని అన్నారు.ఈ రెండు పార్టీలు కూడా ప్రజలను మభ్యపెడుతూ మోసపూరితమైన హామీలు ఇస్తూ పబ్బం గడుపుతున్నారని ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇచ్చిన హామీలు కూడా అన్ని నెరవేర్చి ఓటు అడగాలాన్నారు.గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బందు,డబుల్ బెడ్రూంలు మరియు ఇంటికో ఉద్యోగం అని మోసం చేసి పది సంవత్సరాలు దొరల పాలన చేశారు,ఆ తర్వాత ప్రజా ప్రభుత్వమని అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందికి గురి చేస్తూ ఇచ్చిన 420 హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అందుకే ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు కూనమళ్ళ పృథ్వీరాజ్ ,వనపర్తి మల్లయ్య ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , నల్లబెల్లి మండల అధ్యక్షులు తడక వినయ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంకదువ్వ రంజిత్ ,బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి అచ్చ దయాకర్,జిల్లా ఉపాధ్యక్షులు పల్లికొండా శ్రీను,నల్లబెల్లి మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి,మురికి మనోహర్, తిమ్మాపురం శివ మరియు జిల్లాడనియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.